ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -79 పేజీలు - 8 వెల - 03/- బుధవారం 8 జులై 2026

## ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణులు..

**భారత్‌తో 200 మిలియన్ డాలర్ల డీల్**
**ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణులు విక్రయించేందుకు భారత్ ఒప్పందం**
**సుమారు రూ.1900 కోట్లతో డీల్**
**ఫిలిప్పీన్స్, వియత్నాం తర్వాత బ్రహ్మోస్ కొన్న మూడో దేశం ఇండోనేషియా**
**ఆస్త్రా క్షిపణులు, సాంకేతిక బదిలీపైనా కీలక ఒప్పందాలు**



**న్యూఢిల్లీ,జూలై 7,( రిపబ్లిక్ న్యూస్)**
రక్షణ రంగ ఎగుమతుల్లో భారత్ మరో కీలక మైలురాయిని అధిగమించింది. ఇండోనేషియాకు సుమారు 200 మిలియన్ డాలర్ల (రూ. 1,900 కోట్లు) విలువైన రెండు బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్యాటరీలను సరఫరా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం ఇరు దేశాల **మిగతా 2లో...**

## గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు

**2008 వరుస బాంబు పేలుళ్ల కేసులో 38మందికి ఉరి**
**మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్ష విధింపు**
**ప్రత్యేక కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు**



**అహ్మదాబాద్,జూలై 7,( రిపబ్లిక్ న్యూస్)**
దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన 2008 అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రత్యేక కోర్టు 2022లో విధించిన శిక్షలను సమర్థిస్తూ 38 మంది దోషులకు ఉరిశిక్షను, మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్షను హైకోర్టు మంగళవారం ఖరారు చేసింది. **మిగతా 2లో...**

## గోల్స్ కింగ్ వీడ్కోలు..

**ఫుట్‌బాల్‌లో రొనాల్డో శకం సమాప్తం**
**2026 వరల్డ్ కప్‌లో ఓటమితో అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికిన రొనాల్డో**
**23 ఏళ్ల పాటు పోర్చుగల్ తరపున ఆడి, 18 ఏళ్లు కెప్టెన్‌గా జట్టును నడిపించిన దిగ్గజం**
**ఆరు ప్రపంచకప్‌లు, ఆరు యూరో ఛాంపియన్‌షిప్‌లలో ఆడిన ఏకైక ఆటగాడిగా చరిత్ర**
**అంతర్జాతీయ ఫుట్‌బాల్‌లో అత్యధిక గోల్స్ (146), అత్యధిక మ్యాచ్‌ల (233) ప్రపంచ రికార్డు**
**యూరో, నేషన్స్ లీగ్ ట్రోఫీలు గెలిచినా..**
**వరల్డ్ కప్ ట్రోఫీ కల నెరవేరలేదు**




# భూములు ఇచ్చిన రైతులకు 40వేల కౌలు

**పదేళ్లపాటు అమలు చేయాలని నిర్ణయం**
**జనవరి 6లోగా రుణం తీసుకున్న వారికి రుణమాఫీ అమలు**
**ల్యాండ్ పూలింగ్‌కు అంగీకరించని వారిపై భూసేకరణ కత్తి**
**ఇనాం భూముల కోసం దేవాదాయశాఖకు రూ.159 కోట్లు చెల్లింపు**
**చంద్రబాబు అధ్యక్షతన 63వ సీఆర్డీఏ సమావేశం లో కీలక నిర్ణయాలు**

**అమరావతిజూలై 7,( రిపబ్లిక్ న్యూస్)**
సీఆర్డీఏ సమావేశంలో ఏపీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. 2024 జూన్ నుంచి భూములిచ్చిన వారికి రూ.40వేలు కౌలు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. భూములు ఇచ్చినప్పటి నుంచి 10ఏళ్లపాటు ఇది అమలు కానుంది. గ్రామకంఠాల్లో భూమి కోల్పోతున్న వారికి ఏటా రూ.10వేలు ఇచ్చేందుకు అనుమతిని ఇచ్చింది. కొత్తగా పూలింగ్ జరిగే గ్రామాల రైతులకు రుణమాఫీ చేయాలని నిర్ణయించింది. ఈ ఏడాది జనవరి 6లోగా రుణం తీసుకున్న వారికి ఈ మాఫీ అమలవుతుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన 63వ సీఆర్డీఏ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రెండో దశ పూలింగ్‌లో భూములిచ్చిన రైతుల గురించి చర్చించారు. రైతులకు యాన్యుటీ, వ్యవసాయ రుణమాఫీ, ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు, **మిగతా 2లో...**



## ఎల్జీకి ఆహ్వానం




**విశాఖలో జీసీసీ, మూలపేటలో నాఫ్తా క్రాకర్..**
**ఏపీలో పెట్టుబడులకు ఎల్జీకి మంత్రి లోకేశ్ ఆహ్వానం**
**దక్షిణ కొరియాలో పర్యటిస్తున్న మంత్రి లోకేశ్**
**ఎల్జీ ఎలక్ట్రానిక్స్, ఎల్జీ కెమ్ ఉన్నతాధికారులతో సమావేశం**
**ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చిన ఎల్జీ యాజమాన్యం**

**అమరావతిజూలై 7,( రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన దక్షిణ కొరియా పర్యటనలో కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. పర్యటనలో భాగంగా ఆయన ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఎల్జీ ఎలక్ట్రానిక్స్, ఎల్జీ కెమ్ ఉన్నతస్థాయి **మిగతా 2లో...**



## సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటన -సింగరేణికి నైనీ కోల్ బ్లాక్**
**తాడిచెర్ల-2 బ్లాక్ కూడా కేటాయింపు**
**బొగ్గు ఉత్పత్తి పెంచాలని సూచన**

**న్యూఢిల్లీ,జూలై 7,( రిపబ్లిక్ న్యూస్)**
సింగరేణికి మరో రెండు కీలక బొగ్గు బ్లాక్‌లు దక్కనున్నాయి. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌తో పాటు తాడిచెర్ల-2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికి కేటాయిస్తున్నట్లు కేంద్ర **మిగతా 2లో...**

## ఈ25 పెట్రోల్ తెచ్చే ప్రతిపాదన లేదు

**ఈ25 పెట్రోల్ పై కేంద్రం కీలక ప్రకటన**
**ఈ25 పెట్రోల్ పై వస్తున్న వదంతులను నమ్మవద్దని ప్రజలకు సూచన**
**వాహనాలపై ఈ25 అనుకూలతపై ఇంకా పరీక్షలు జరుగుతున్నాయని వెల్లడి**
**ఈ20 పెట్రోల్ పై మైలేజ్, ఇంజిన్ పనితీరుపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనలు**
**దశలవారీగా, ఆచితూచి మాత్రమే ముందుకు వెళ్తామని ప్రభుత్వ హామీ**

**న్యూఢిల్లీ,జూలై 7,( రిపబ్లిక్ న్యూస్)**
దేశవ్యాప్తంగా 25 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఈ25)ను త్వరలో ప్రవేశపెట్టనున్నట్లు వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. అటువంటి ప్రతిపాదన ఏదీ ప్రస్తుతం తమ పరిశీలనలో లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ వదంతుల నేపథ్యంలో వాహనదారుల్లో నెలకొన్న ఆందోళనలను నివృత్తి చేసే **మిగతా 2లో...**




## టెంపుల్ టూరిజం తరహాలో హస్తకళల పర్యాటకం

**కళాకారుల జీవితాలపై ప్రత్యేక డాక్యుమెంటరీలు రూపొందించాలని ఆదేశం**
**ఉప్పాడ చీరలు, అరటి నార వస్తువులు కొనుగోలు చేసిన పవన్**
**గోదావరి పుష్కరాల్లో తోలుబొమ్మలాట ప్రదర్శనలకు ప్రత్యేక ఏర్పాట్లు**

**విజయవాడ,జూలై 7,( రిపబ్లిక్ న్యూస్)**
ఏపీ హస్తకళలను ప్రపంచ నలుమూలలకు తీసుకెళ్దామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మార్కెటింగ్ ఇంకా పెంచగలిగితే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చన్నారు. **మిగతా 2లో...**






## భోగాపురం సిద్ధం..

**విమానాశ్రయం త్వరలో ప్రారంభం**
**భోగాపురం విమానాశ్రయాన్ని సందర్శించిన రామ్మోహన్ నాయుడు**
**అన్ని పనులు పూర్తయ్యాయని తెలిపిన కేంద్ర మంత్రి**
**మోదీ సమయం ఖరారు చేస్తే ప్రారంభోత్సవం ఉంటుందని వెల్లడి**

**భోగాపురం జూలై 7,( రిపబ్లిక్ న్యూస్)**
ఉత్తరాంధ్రలో కొత్త అభివృద్ధి చరిత్రకు నాంది పలుకుతూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం పూర్తి స్థాయికి చేరుకుంది. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు విమానాశ్రయాన్ని సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలతో **మిగతా 2లో...**

## పాతబస్తీలో ఓటర్ల నమోదుపై బీజేపీ అభ్యంతరం

**ఇంటింటి సర్వే జరపకుండా మజ్లిస్ శిబిరాల్లో ఫారాల పంపిణీ జరుగుతోందని ఆరోపణ**
**బీఎల్‌ఓలు నిబంధనలు పాటించడం లేదని ఈసీకి ఫిర్యాదు**
**తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన బీజేపీ నేతలు**



# భోగాపురం సిద్ధం..

**మొదటిపేజీ తరువాయి**

జీఎంఆర్ సంస్థ షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేసిందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఇప్పటికే ఎయిరోడ్రోమ్ లైసెన్స్ వచ్చేసిందని వెల్లడించారు. ప్రధాని మోదీ సమయం ఖరారు చేస్తే వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ వేడుక ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు. 78 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మితమైన టెర్మినల్ భవనం సంవత్సరానికి ఏకంగా నాలుగు కోట్ల మంది ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యం కలిగి ఉంటుందని చెప్పారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, కళలు ఉట్టిపడేలా డిజైన్ చేయడంతో ఇది దేశంలోనే అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. ప్రారంభం అయిన వారం లోపు విశాఖ విమానాశ్రయ కార్యకలాపాలను భోగాపురానికి మార్చి పూర్తి స్థాయిలో సేవలు ప్రారంభిస్తామని తెలిపారు.

# ఈ25 పెట్రోల్ తెచ్చే ప్రతిపాదన లేదు

**మొదటిపేజీ తరువాయి**

ప్రయత్నం చేసింది. ఈ25 ఇంధనాన్ని తక్షణమే అందుబాటులోకి తీసుకువస్తున్నారన్న ప్రచారంలో వాస్తవం లేదని కేంద్రం ఉద్ఘాటించింది. వివిధ వాహన మోడళ్లపై ఈ25 మిశ్రమం యొక్క అనుకూలతపై ప్రస్తుతం పరీక్షలు కొనసాగుతున్నాయని, పూర్తిస్థాయి నివేదికలు అందిన తర్వాతే దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఈ20 (20 శాతం ఇథనాల్) పెట్రోల్ సురక్షితమైనదని, అది సమర్థవంతంగా పనిచేస్తోందని వారు తెలిపారు.

ముడి చమురు దిగుమతులు తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ, మరియు చెరకు రైతులను ఆదుకోవడం వంటి లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే నిర్ణీత గడువు కంటే ముందే భారత్ ఈ20 లక్ష్యాన్ని చేరుకుంది. అయితే, ఈ20 పెట్రోల్ వాడకం వల్ల మైలేజీ తగ్గడం, పాత వాహనాల ఇంజిన్ల పనితీరు దెబ్బతినడం వంటి ఆందోళనలు సామాజిక మాధ్యమాల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే ఈ25 వస్తుందనే వార్తలు వాహనదారుల్లో మరింత ఆందోళన రేకెత్తించాయి. ఇటీవల ప్రభుత్వం ఈ22 నుంచి ఈ30 వరకు ఇథనాల్ మిశ్రమాలపై ఎక్సైజ్ సుంకం మినహాయింపు ఇవ్వడంతో ఈ25 త్వరలోనే వస్తుందనే ఊహాగానాలు పెరిగాయి. అయితే, ఈ20 తర్వాత ఏ నిర్ణయం తీసుకున్నా అది దశలవారీగా ఉంటుందని, వాహన తయారీ సంస్థల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం ఉంటుందని ఓ ఉన్నతాధికారి వెల్లడించారు. ధృవీకరించని సమాచారాన్ని నమ్మి ఆందోళన చెందవద్దని కేంద్రం ప్రభుత్వం ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

# సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..

**మొదటిపేజీ తరువాయి**

బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఈ నిర్ణయం సంస్థ భవిష్యత్తుకు పెద్ద ఊరటనిస్తుందని చెప్పారు. ఢిల్లీలో మంగళవారం మాట్లాడిన కిషన్ రెడ్డి సింగరేణికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కేలా కేంద్రం చొరవ తీసుకుందని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు బ్లాక్‌ల వేలంలోనూ సింగరేణి పాల్గొనేలా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నైనీ కోల్ బ్లాక్‌లో మరో 35 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని కిషన్‌రెడ్డి చెప్పారు. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. తెలంగాణలో లక్షలాది కుటుంబాల జీవనాధారం సింగరేణి అని పేర్కొన్నారు. తాడిచెర్ల-2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించాలని కేంద్రం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఈ బ్లాక్‌తో సంస్థ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయన్నారు. భవిష్యత్తులో ఉత్పత్తి పెరగడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు.

# పాతబస్తీలో ఓటర్ల నమోదుపై బీజేపీ అభ్యంతరం

**హైదరాబాద్,జూలై 7,( రిపబ్లిక్ న్యూస్)**

హైదరాబాద్ పాతబస్తీలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భారీ అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని బీజేపీ ఆరోపించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డిని కలిసిన ఆ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరగడం లేదని, దానికి బదులుగా మజ్లిస్ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన శిబిరాల ద్వారానే ఓటరు నమోదు ఫారాలను పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కేవలం ఫారాల పంపిణీకే పరిమితం కాకుండా, పూర్తి చేసిన దరఖాస్తులను అప్‌లోడ్ చేసేందుకు వినియోగించే ఎన్నికల సంఘం అధికారిక యాప్‌ను సైతం మజ్లిస్ నేతలకే అప్పగిస్తున్నారని బీజేపీ తన ఫిర్యాదులో పేర్కొంది. పాతబస్తీతో పాటు జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజ్‌గిరి, వరంగల్, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో చాలామంది ఓటర్లకు కనీసం దరఖాస్తు ఫారాలు కూడా అందలేదని వివరించింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఈ సందర్భంగా పలు అంశాలను సీఈఓ దృష్టికి తీసుకెళ్లింది. హైదరాబాద్‌లో కేవలం ఆంగ్ల భాషలో, జిల్లాల్లో తెలుగులో ఫారాలను పంపిణీ చేయడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చి స్థిరపడిన ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఇంటింటి సర్వేను తప్పనిసరి చేయాలని, ఓటర్లు అందుబాటులో లేని పక్షంలో బీఎల్‌ఓలు కనీసం మూడుసార్లు వారి ఇళ్లను సందర్శించేలా ఆదేశాలు జారీ చేయాలని బీజేపీ విజ్ఞప్తి చేసింది. ఓటర్ల జాబితా సవరణ కోసం జూన్ 25న ప్రారంభమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ జూలై 24 వరకు కొనసాగనుంది. జూలై 31న ముసాయిదా జాబితాను, అక్టోబర్ 1న తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రచురించనుంది.

# ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణులు..

**మొదటిపేజీ తరువాయి**

మధ్య జరిగిన పలు కీలక రక్షణ ఒప్పందాల్లో భాగంగా ఈ డీల్ ఖరారైంది.

ఈ ఒప్పందంతో బ్రహ్మోస్ క్షిపణులను కొనుగోలు చేసిన మూడో విదేశీ కస్టమర్‌గా ఇండోనేషియా నిలిచింది. ఇప్పటికే 2022లో ఫిలిప్పీన్స్ మూడు బ్యాటరీల కోసం ఒప్పందం చేసుకోగా, ఈ ఏడాదే వియత్నాం కూడా బ్రహ్మోస్ కొనుగోలుకు అంగీకరించింది. తాజా ఒప్పందంతో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ తన రక్షణ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకుంటోంది. ఈ డీల్ కేవలం బ్రహ్మోస్ క్షిపణులకే పరిమితం కాలేదు. అస్త్రా ఎయిర్-టు-ఎయిర్ క్షిపణి వ్యవస్థలు, కీలకమైన రక్షణ సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, సముద్ర భద్రత వంటి అంశాలపై కూడా ఇరు దేశాలు అంగీకారానికి వచ్చాయి. గత ఏడాది నవంబర్‌లో జరిగిన ఇరు దేశాల రక్షణ మంత్రుల సమావేశంలోనే ఈ ఒప్పందాలపై చర్చలు మొదలయ్యాయి. భారత్‌కు చెందిన డీఆర్‌డీవో, రష్యాకు చెందిన ఎన్పీవో మషినోస్ట్రోయెనియా సంయుక్తంగా బ్రహ్మోస్ క్షిపణిని అభివృద్ధి చేశాయి. ఇది భారత త్రివిధ దళాల్లోనూ సేవలందిస్తోంది. భారత్ మరో అరడజను దేశాలతో బ్రహ్మోస్ అమ్మకాలపై చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. సాధారణంగా ఒక బ్రహ్మోస్ బ్యాటరీలో 4 లాంచర్లు ఉంటాయి. ఒక్కో లాంచర్ పై 3 రెడీ టు ఫైర్ బ్రహ్మోస్ క్షిపణులు ఉంటాయి. ఆ లెక్కన ఒక బ్యాటరీలో మొత్తం 12 క్షిపణులు ఉంటాయి. వీటిని కేవలం 30 సెకన్ల వ్యవధిలోనే వేర్వేరు లక్ష్యాలపై ప్రయోగించవచ్చు.

# గోల్స్ కింగ్ వీడ్కోలు..

## ఫుట్‌బాల్‌లో రొనాల్డో శకం సమాప్తం

**న్యూఢిల్లీ,జూలై 7,( రిపబ్లిక్ న్యూస్)**

ఒక శకం ముగిసింది. 23 ఏళ్లుగా ఒక దేశపు ఆశలను తన భుజాలపై మోసిన ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలికాడు. మంగళవారం జరిగిన 2026 ఫిఫా ప్రపంచకప్ రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో స్పెయిన్‌తో జరిగిన మ్యాచ్‌లో పోర్చుగల్ ఓటమి చెందడంతో రొనాల్డో అద్భుతమైన ప్రపంచకప్ ప్రస్థానం ముగిసింది. ఆరు ప్రపంచకప్‌లు, ఆరు యూరో ఛాంపియన్‌షిప్‌లు, దాదాపు రెండు దశాబ్దాల కెప్టెన్సీతో సాగిన ఈ అసాధారణ ప్రయాణానికి ఫుట్‌బాల్ ప్రపంచం మొత్తం సెల్యూట్ చేస్తోంది. రొనాల్డో తన అంతర్జాతీయ కెరీర్‌ను 2003 ఆగస్టు 20న, 18 ఏళ్ల వయసులో కజకిస్థాన్‌పై ఆడిన మ్యాచ్‌తో ప్రారంభించాడు. యూరో 2004లో గ్రీస్‌పై తన తొలి అంతర్జాతీయ గోల్‌తో ప్రపంచం దృష్టిని ఆకర్షించాడు. నాయకత్వ లక్షణాలను ముందుగానే గుర్తించిన మేనేజ్‌మెంట్, యూరో 2008 నాటికి అతడిని జట్టు కెప్టెన్‌గా నియమించింది. అప్పటి నుంచి దాదాపు 18 సంవత్సరాల పాటు ఆ బాధ్యతను ఎంతో గౌరవంగా నిర్వర్తించాడు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో రొనాల్డో ఫుట్‌బాల్ రికార్డు పుస్తకాలను తిరగరాశాడు. 2014లో పౌలెటా (47 గోల్స్)ను అధిగమించి పోర్చుగల్ తరఫున ఆల్-టైమ్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. 2021లో ఇరాన్ దిగ్గజం అలీ దాయిని దాటి పురుషుల అంతర్జాతీయ ఫుట్‌బాల్ చరిత్రలోనే అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడు. జూన్ 2023 నాటికి 200 అంతర్జాతీయ మ్యాచ్‌ల మైలురాయిని దాటినా, అతని విజయదాహం ఏమాత్రం తగ్గలేదు. ప్రస్తుత ప్రపంచకప్‌లో ఉజ్బెకిస్థాన్‌పై గోల్ చేసి, ఆరు వేర్వేరు ప్రపంచకప్‌లలో గోల్ చేసిన తొలి ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. తన ప్రపంచకప్ కెరీర్‌ను మొత్తం 11 గోల్స్‌తో ముగించాడు. తద్వారా పోర్చుగల్ దిగ్గజం యూసెబియో (9 గోల్స్) రికార్డును అధిగమించాడు. 2006, 2010, 2014, 2018, 2022, 2026 ప్రపంచకప్‌లతో పాటు ఆరు యూరోపియన్ ఛాంపియన్‌షిప్‌లలో ఆడిన ఏకైక ఆటగాడిగా

# ఎల్జీకి ఆహ్వానం




**మొదటిపేజీ తరువాయి**

ప్రతినిధి బృందాలతో సియోల్‌లో వేర్వేరుగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విశాఖపట్నం, శ్రీసిటీ, మూలపేట కేంద్రాలుగా రాష్ట్రంలో భారీ ప్రాజెక్టులు చేపట్టేందుకు గల అవకాశాలను ఆయన వివరించి, పెట్టుబడులకు ఆహ్వానం పలికారు.

**విశాఖలో జీసీసీ.. ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌కు లోకేశ్ ప్రతిపాదనలు**

సియోల్‌లోని ఎల్జీ ట్విన్ టవర్స్‌లో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ గ్లోబల్ సీఈవో ల్యూ జె చెయోల్, ఇండియా సీఈవో హాంగ్ జు జియోన్‌లతో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్జీ సంస్థ తన నోయిడా, బెంగళూరు ప్రాజెక్టుల తరహాలో విశాఖపట్నంలో ఒక గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ (జీసీసీ) లేదా ఇంజనీరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనితో పాటు శ్రీసిటీ, దాని పరిసర ప్రాంతాలలో డిస్‌ప్లే మాడ్యూల్స్, సెన్సర్లు, పవర్ ఎలక్ట్రానిక్స్ వంటి విడిభాగాల తయారీ యూనిట్‌ను స్థాపించే అవకాశాలను పరిశీలించాలని కోరారు.

రాష్ట్రంలో ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించేందుకు ఐఓటీ, రోబోటిక్స్ వంటి అత్యాధునిక రంగాలలో ఇన్నోవేషన్ ల్యాబ్‌ల ఏర్పాటుకు రీసెర్చ్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)తో కలిసి పనిచేయాలని సూచించారు. క్యారియర్ సంస్థ తరహాలో వాణిజ్య అవసరాల కోసం చిల్లర్ మాన్యుఫ్యాక్చరింగ్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

ఈ సమావేశంలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా సీఈవో హాంగ్ జు జియోన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం భారత రిఫ్రిజిరేటర్ మార్కెట్‌లో 28 శాతం, వాషింగ్ మెషీన్ల విభాగంలో 33.5 శాతం వాటాతో ఎల్జీ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఇప్పటికే శ్రీసిటీలో రూ.5,000 కోట్ల భారీ వ్యయంతో తమ మూడో ఉత్పాదక కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, దీని ద్వారా సుమారు 1,500 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభిస్తాయని వివరించారు. ఈ ఏడాది చివరికల్లా ఈ యూనిట్‌లో వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించి ఏసీ కంప్రెసర్లు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు తయారు చేస్తామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన తాజా ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**మూలపేటలో నాఫ్తా క్రాకర్.. ఎల్జీ కెమ్‌కు ఆహ్వానం**

పర్యటనలో భాగంగా లోకేశ్, ఎల్జీ కెమ్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రెసిడెంట్ యున్-జు కోహ్ బృందంతో కూడా భేటీ అయ్యారు. కాకినాడ పోర్టు సమీపంలో పాలీస్టైరిన్ తయారీ కేంద్రాన్ని, మూలపేట పోర్టు కేంద్రంగా ప్రపంచ స్థాయి నాఫ్తా క్రాకర్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ఎలక్ట్రిక్ వాహన రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ క్యాథోడ్ యాక్టివ్ మెటీరియల్, సెల్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. వీటితో పాటు మూలపేటలో బయో-ఇథనాల్, సస్టెయినబుల్ ఏవియేషన్ ఫ్యూయల్ (ఎస్ఏఎఫ్) ఉత్పత్తిపై దృష్టి సారించి జీవ ఇంధనాల తయారీ కేంద్రం, ప్లాస్టిక్ వ్యర్థాలను పునర్వినియోగంలోకి తెచ్చేందుకు రీసైక్లింగ్, పైరోలిసిస్ ప్లాంట్లను ప్రభుత్వ భాగస్వామ్యంతో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

దీనికి యున్-జు కోహ్ స్పందిస్తూ, గతంలో విశాఖపట్నం గోపాలపట్నంలోని ఎల్జీ పాలిమర్స్ ప్లాంట్ ద్వారా కీలకమైన పాలిమర్ భాగాలను సరఫరా చేశామని గుర్తుచేశారు. ప్రస్తుతం శ్రీసిటీలో ఏబీఎస్ కాంపౌండ్ ప్లాంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన నూతన ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశాలు రాష్ట్రానికి మరిన్ని భారీ పెట్టుబడులను ఆకర్షించే దిశగా సానుకూల వాతావరణాన్ని సృష్టించాయని అధికారులు భావిస్తున్నారు.

# గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు

**మొదటిపేజీ తరువాయి**

ఈ కేసులో దాఖలైన అప్పీళ్లపై సుదీర్ఘ విచారణ అనంతరం న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది 2008, జులై 26న అహ్మదాబాద్‌లో కేవలం 70 నిమిషాల వ్యవధిలో 21 చోట్ల బాంబు దాడులతో ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. ఈ దాడుల్లో 56 మంది మరణించగా, 246 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఆ తర్వాత సూరత్‌లో పేలని బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం 78 మందిపై విచారణ జరగగా, 2022లో ప్రత్యేక కోర్టు 49 మందిని దోషులుగా తేల్చి, 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఉరిశిక్ష అమలుకు హైకోర్టు ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం శిక్షల నిర్ధారణ కోసం హైకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అల్పేష్ కొగ్జే, జస్టిస్ సమీర్ దవేలతో కూడిన గుజరాత్ హైకోర్టు ధర్మాసనం గత రెండున్నరేళ్లుగా దాదాపు 248 సార్లు అప్పీళ్లపై విచారణ జరిపి మంగళవారం తుది తీర్పు వెల్లడించింది. . 38 మందికి మరణశిక్ష, 11 మందికి జీవితఖైదు విధిస్తూ 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సమర్థించింది. కిందికోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేసింది. ఈ పేలుళ్లలో మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, గాయపడినవారికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని గుజరాత్ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. మార్చి 31, 2027లోగా పరిహార చెల్లింపులు పూర్తి చేయాలని పేర్కొంది. నిషేధిత ఇండియన్ ముజాహిదీన్ , సిమి ఉగ్రవాద సంస్థల కుట్రను ప్రాసిక్యూషన్ నిరూపించగలిగింది. దేశద్రోహం, హత్య నేరాలతో పాటు కఠినమైన ఉగ్రవాద నిరోధక చట్టం 'ఉపా' కింద దోషులుగా న్యాయస్థానం తేల్చింది. కాగా, దేశ చరిత్రలోనే ఒకే కేసులో ఇంతపెద్ద సంఖ్యలో 38 మందికి ఉరిశిక్షలు ఖరారు కావడం ఇదే ప్రథమం. 2008 జులై 26న అహ్మదాబాద్‌లో 21 చోట్ల జరిగిన వరుస పేలుళ్లలో 56 మంది ప్రాణాలు కోల్పోయారు. 246 మంది గాయపడ్డారు. నగరవ్యాప్తంగా ఆసుపత్రులు సహా పలుచోట్ల పేలుళ్లు జరగ్గా రెండ్రోజుల తర్వాత సూరత్ లోనూ బాంబులు గుర్తించారు. ఇక పేలుళ్ల శబ్దాలకు సమీపంలో ఉన్నవారు కొంతకాలం వినికిడి శక్తి కోల్పోయారు. దర్యాప్తులో భాగంగా అహ్మదాబాద్ నగర నేరవిభాగం 100 మందిని నిందితులుగా పేర్కొంది. 78 మందిపై విచారణ చేపట్టింది. 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పులో 49 మందిని దోషులుగా నిర్ధరించింది. 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. అప్రూవర్‌గా మారిన ఒక నిందితుడికి క్షమాభిక్ష ప్రసాదించింది. తొలుత ఇచ్చిన వాంగ్మూలాలు ఉపసంహరించుకున్న మరో నలుగురు అప్రూవర్ల కు శిక్ష విధించింది. 2002లో జరిగిన గోధ్రా అనంతర అల్లర్లకు ప్రతీకారంగానే ఈ దాడులు జరిపినట్లు నాడు వార్తలు వచ్చాయి. తర్వాత ఇండియన్ ముజాహిదీన్ బాధ్యత ప్రకటించుకుంది. ఈ కేసు విచారణ సమయంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. 24 మంది నిందితులు టన్నెల్ తవ్వి జైలు నుంచి తప్పించుకునేందుకు యత్నించారు. అయితే ఆ కుట్రను పోలీసులు భగ్నం చేశారు.

# భూములు ఇచ్చిన రైతులకు 40వేల కౌలు

**మొదటిపేజీ తరువాయి**

మంత్రుల కమిటీ సిఫారసు మేరకు వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై చర్చించారు. ఇనాం భూముల కోసం దేవాదాయశాఖకు రూ.159 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అమరావతి 25 టౌన్‌షిప్‌ల్లో ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఉండేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. రాత్రిలోగా భూమిలివ్వనివారికి రేపు భూ సేకరణ అమలు చేస్తామన్నారు. ఇప్పటికే ల్యాండ్ అక్విజిషన్ నోటిఫికేషన్ 2.5 ఎకరాలకు అమలు చేస్తున్నామని తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధి, రెండో దశ ల్యాండ్ పూలింగ్, రైతులకు యాన్యుటీ, వ్యవసాయ రుణమాఫీ, ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు, వివిధ సంస్థలకు భూ కేటాయింపులు సహా తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వివరించారు. సమావేశం అనంతరం మీడియాకు మంత్రి నారాయణ వివరాలు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి ఏడాది జరీబు భూములకు ఎకరానికి రూ.5 వేల చొప్పున, మెట్ట భూములకు ఎకరానికి రూ.3 వేల చొప్పున యాన్యుటీ పెంపునకూ అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ కంఠాల్లో భూములు కోల్పోయిన వారికి ఏడాదికి రూ.10 వేల చొప్పున చెల్లించాలని నిర్ణయించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. కొత్తగా ల్యాండ్ పూలింగ్ జరుగుతున్న గ్రామాల్లో భూములు ఇచ్చే రైతు కుటుంబాలకు వ్యవసాయ రుణమాఫీ అమలు చేయాలని అథారిటీ నిర్ణయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. ల్యాండ్ పూలింగ్‌కు ఇంకా భూములు ఇవ్వని రైతులకు మంగళవారం రాత్రి వరకు అవకాశం కల్పిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. ఆ తర్వాతా భూములు ఇవ్వకపోతే బుధవారం నుంచి భూసేకరణ పక్రియను అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే జారీ చేసిన ల్యాండ్ అక్విజిషన్ నోటిఫికేషన్‌ను 2.5 ఎకరాల భూమికీ అమలు చేయనున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# టెంపుల్ టూరిజం తరహాలో హస్తకళల పర్యాటకం

**మొదటిపేజీ తరువాయి**

విజయవాడ అంబేద్కర్ కళా వేదికలో నిర్వహించిన ఏపీ హస్తకళా మహోత్సవానికి పవన్ కల్యాణ్ హాజరయ్యారు. హస్తకళాకారులను అనారోగ్య సమస్యల నుంచి కాపాడాలన్నారు. తొలుత అందరికీ ఆరోగ్య పరీక్షలు చేయించాలని, హస్తకళాకారుల పిల్లలు చదువుకునేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. వంశపారం పర్యంగా వచ్చిన కళను ముందుకు తీసుకెళ్లడం కూడా ముఖ్యమే. హస్తకళా రంగాలు భారతదేశ మూలాలు. దేశ సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగాలంటే హస్తకళను, చేనేతను కాపాడుకోవాల్సి ఉందన్నారు. ఒక జాతి గొప్పతనం.. నిర్మించిన భవనాల్లో కాదు.. కళాకారుల్లో కనిపిస్తుంది. కళాకారుల ప్రతిభ.. వారి కష్టాన్ని గుర్తించడానికే ఇక్కడికి వచ్చాను. సంప్రదాయ హస్తకళా వారసత్వానికి ఆంధ్రప్రదేశ్ పుట్టినిల్లు. అద్భుత కళల వెనుక లక్షల మంది కళాకారుల కృషి ఉంది. వస్తువుల తయారీ మాత్రమే కాదు.. వారసత్వాన్నీ సజీవంగా ఉంచుతున్నారు. తరతరాల సంప్రదాయాన్ని కళాకారులు కాపాడుతున్నారని అభినందించారు. రాష్ట్రంలో 2 లక్షల మందికిపైగా కళాకారులున్నారు. గ్లోబల్ మార్కెట్‌కు అనుసంధానం చేస్తూ హస్తకళా రంగానికి కొత్త దశను తీసుకొస్తాం. వదిలేసిన వస్త్రాలు కూడా వ్యర్థం కాకుండా వస్తువుల తయారీ చూస్తున్నాం. డబ్బు సంపాదనే కాదు.. పర్యావరణ పరిరక్షణ కూడా ప్రాముఖ్యంగా తీసుకుంటున్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా హస్తకళా రంగం కూడా అభివృద్ధి చెందాలి.




మారుమూల గ్రామంలోని కళాకారుడి కృషి.. ప్రపంచానికి చేరాలనేదే ప్రభుత్వ లక్ష్యం. వోకల్ ఫర్ లోకల్ మాత్రమే కాదు.. లోకల్ టు గ్లోబల్ లక్ష్యంగా పని చేద్దామని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. సంప్రదాయ హస్తకళా వారసత్వానికి ఏపీ పుట్టినిల్లు అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఒక జాతి గొప్పతనం నిర్మించిన భవనాల్లో కాదని, కళాకారుల్లో కనిపిస్తుందని అభివర్ణించారు. కళాకారుల అద్భుత ప్రతిభను, వారి కష్టాన్ని గుర్తించడానికి తాను ఈ కార్యక్రమానికి వచ్చానని తెలిపారు. హస్తకళాకారుల వస్తువుల తయారీ మాత్రమే కాకుండా, వారసత్వాన్ని సజీవంగా ఉంచుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా, రామాయణంలోని రావణ సంహార ఘట్టాన్ని తోలుబొమ్మలాట కళాకారులు ప్రదర్శించిన తీరును పవన్ కల్యాణ్ అభినందించారు. ప్రతి స్టాల్‌ను సందర్శించి, హస్తకళా ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా కళాకారులను వ్యక్తిగతంగా పవన్ కల్యాణ్ ప్రోత్సహించారు. కళాకారులతో కలిసిపోయి, వారి నైపుణ్యాలను ప్రశంసించారు. వారి విజయాలు, సవాళ్ల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. కళాకారుల కోరిక మేరకు, క్లస్టర్ల వారీగా గ్రూప్ ఫొటోలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఏపీ హస్తకళల అభివృద్ధికి తమ ప్రభుత్వం అవసరమైన మద్దతును అందిస్తోందని స్పష్టం చేశారు. పర్యావరణ పర్యాటకం, ఆలయ పర్యాటకం తరహాలో హస్తకళల పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం తెలిపారు. కళాఖండాలను సృష్టించే కళాకారులకు తగిన గుర్తింపు లభించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. కళాకారుల పోరాటాలను ప్రపంచానికి పరిచయం చేయడానికి ప్రత్యేక డాక్యుమెంటరీలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వీబీజీ రామ్ జీ పథకం కింద క్లస్టర్ల వారీగా ఉమ్మడి సౌకర్యాల కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. హస్తకళల పరిరక్షణకు సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. హస్తకళాకారుల ఆరోగ్య పరిరక్షణ కోసం క్లస్టర్ల వారీగా నిరంతర వైద్య శిబిరాలను నిర్వహించాలని సూచించారు. ఆంధప్రదేశ్ హస్తకళల ఉత్సవంలో మొదటి అడుగుగా కాకినాడకు చెందిన తోలుబొమ్మలాట కళాకారులు ఏర్పాటు చేసిన స్టాల్‌ను పవన్ కల్యాణ్ సందర్శించారు. సనాతన ధర్మం గొప్పతనాన్ని చాటిచెప్పేలా రూపొందించిన రామాయణ, మహాభారత, భాగవత కళారూపాలను పరిశీలించారు.

# అవుకు ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించిన పీఎంశ్రీ స్టేట్ అబ్జర్వర్ పి. వెంకటేశ్వర రావు, ఏఎంఓ వి. మాధవీలత

**అవుకు జూలై 07 రిపబ్లిక్ న్యూస్**
అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (AMO) శ్రీమతి వి. మాధవీలత, పీఎంశ్రీ స్టేట్ అబ్జర్వర్ శ్రీ పి. వెంకటేశ్వర రావు మంగళవారం అవుకు ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించారు.



ఈ సందర్భంగా పాఠశాలలో జరుగుతున్న బోధన–అభ్యాస ప్రక్రియ, పీఎంశ్రీ కింద ఏర్పాటు చేసిన ప్లే ఫీల్డ్, ఇతర మౌలిక సదుపాయాలు, విద్యార్థుల హాజరు, తరగతి గదుల నిర్వహణ, పరిశుభ్రత, బాలికల హాస్టల్ నిర్వహణ, వసతి సౌకర్యాలు, డైనింగ్ హాల్, కిచెన్, తాగునీటి సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, అటల్ టింకరింగ్ ల్యాబ్, విద్యార్థుల విద్యా ప్రగతి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

హాస్టల్‌లోని విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరా తీసిన అధికారులు, హాస్టల్ నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమం, పరిశుభ్రత, పోషకాహారం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభ్యాస స్థాయిని తెలుసుకుని, ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

పాఠశాలలో కొనసాగుతున్న విద్యా కార్యక్రమాలు, క్రమశిక్షణ, హాస్టల్ నిర్వహణ పట్ల అధికారులు ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్. హేమీమా పాఠశాలలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, విద్యార్థుల విజయాలు, ప్రత్యేక కార్యక్రమాల గురించి అధికారులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, హాస్టల్ సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ మండల అధ్యక్షుడిగా పాలమూరి బాబయ్య నియామకం





**అనంతపురం/గుత్తి, జూలై 7: (రిపబ్లిక్ న్యూస్)**
భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గుత్తి మండల అధ్యక్షుడిగా బసినేపల్లికి చెందిన సీనియర్ నాయకుడు పాలమూరి బాబయ్య నియమితులయ్యారు. మంగళవారం గుత్తిలో నిర్వహించిన పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేశ్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా కొనకొండ్ల రాజేశ్ మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి పాలమూరి బాబయ్య ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని అన్నారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ కార్యకర్తలను సమన్వయం చేసుకునే నాయకత్వ లక్షణాలు ఆయనకు ఉన్నాయని పేర్కొన్నారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన సమర్థవంతంగా పనిచేస్తారనే విశ్వాసం వ్యక్తం చేశారు.

నూతన మండల అధ్యక్షుడు పాలమూరి బాబయ్య మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని, మండలంలోని ప్రతి గ్రామంలో సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటానని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలిపారు.

తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బీసీ వెంకప్ప, ప్రధాన కార్యదర్శులు నూరుల్హసన్, భాష, చామంతుల ప్రేమ్‌కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రంగరాజు, మార్కెట్ యార్డు డైరెక్టర్ బావిగడ్డ ఓబులయ్య, జిల్లా కార్యదర్శి బలకా నారాయణరెడ్డి, కవిత, జిల్లా ఉపాధ్యక్షులు పాంసెట్టి నాగరాజు, మోహన్‌రెడ్డి, మహేంద్ర, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు కందుల హేమలత, పట్టణ కార్యదర్శి శైలజ, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కరీం, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు మూలంటి బాలకృష్ణ, మాజీ మండల అధ్యక్షుడు పాలమూరు చంద్రశేఖర్ మాణిక్యం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాహిత పనులకు ప్రజలు సహకరించాలి

**: కమిషనర్ చల్లా ఓబులేసు**

**పారిశుద్ధ్య, మౌలిక వసతుల పనుల పరిశీలన**

**నగరాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 7)**
ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. ఏ.క్యాంపు, మారుతి మెగా సిటీ, వెంకటరమణ కాలనీ, జొహరపురం ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య, మౌలిక వసతుల పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఒమేగా ఆసుపత్రి ఎదురుగా ప్రజారోగ్యానికి, ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిన మురుగునీటి సమస్యను పరిశీలించి, దానిని తొలగించేందుకు చేపడుతున్న చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. అలాగే జొహరపురం రోడ్డులో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఎడమ వైపున ఉన్న డ్రైన్‌తో అనుసంధానం చేసే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం కొండారెడ్డి బురుజు పార్కు వద్ద డిజిటల్ స్క్రీన్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించి, ప్రజలకు సమాచారాన్ని చేరవేసే ఆధునిక సదుపాయాల ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ, ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం, నగరపాలక సంస్థ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సానుకూలంగా స్పందించి అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భాగస్వామ్యంతో నగరాభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తై మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ రాంమోహన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు హుస్సేన్, మునిస్వామి తదితర అధికారులు పాల్గొన్నారు.

# సబ్ జూనియర్ బాలికల ఫుట్‌బాల్‌లో కర్నూలు జట్టు విజయం

**క్రీడాకారిణులను అభినందించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఫుట్‌బాల్‌కు ప్రత్యేక స్థలం కేటాయింపునకు కృషి చేస్తానని హామీ**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 7)**
క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాలలో నిర్వహించిన సబ్ జూనియర్ బాలికల అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విజేతగా నిలిచి ట్రోఫీ సాధించిన కర్నూలు జిల్లా జట్టు సభ్యులు పంచలింగాలలోని ఎంపీ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ క్రీడాకారిణులను అభినందించి, వారి విజయాన్ని ప్రశంసించారు. క్రీడల పట్ల అంకితభావంతో సాధన చేస్తే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించే అవకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. జిల్లాకు చెందిన క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై ప్రతిభ కనబర్చి కర్నూలు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మునగలపాడు వద్ద ఏర్పాటు చేస్తున్న క్రికెట్ స్టేడియం ప్రాంగణంలో ఫుట్‌బాల్ క్రీడాభివృద్ధి కోసం రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించే విషయంలో తన వంతు కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు, క్రీడాకారిణులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# బిజెపి రాష్ట్ర సీడ్స్ సెల్ కన్వీనర్ గా నాగేశ్వరరావు

**మహానంది, జూలై 7,( రిపబ్లిక్ న్యూస్)**
మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన పడకండ్ల నాగేశ్వరరావు బిజెపి పార్టీ కిషన్ మోర్చా రాష్ట్ర సీడ్స్ సేల్ కన్వీనర్ గా నియమితులయ్యారు. మంగళవారం ఆయన మాట్లాడారు.. బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధుకి కృతజ్ఞతలు తెలిపారు.



# అర్హులకు ఓటు హక్కు ఉండేలా చూడాలి



**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 7 (రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆదేశాల మేరకు ఓర్వకల్లు మండలం హుస్సేనాపురం గ్రామంలోని బూత్‌ల లో SIR కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టీడీపీ ఓర్వకల్లు మండల అధ్యక్షులు దుగ్గపూటి నాగిరెడ్డి యూనిట్ ఇన్‌చార్జ్ అన్వర్ బాషా, నారాయణ, యూనిట్ కో కన్వీనర్ అభిమన్యుడు, బూత్ ఇంచార్జులు, మహేష్, వెంకటనారాయణ, షాషావాలి, గ్రామ నాయకులు పొట్టి తిరుపతి , మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి రక్షణ కవచం

**ప్రతి ఒక్కరూ ఓటును చెక్ చేసుకోవాలి**

**మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి**



**కల్లూరు ప్రతినిధి, జులై 7 (రిపబ్లిక్ న్యూస్)** కల్లూరు అర్బన్ : పరిధిలోని 19వ వార్డు గణేష్ నగర్‌లో జరుగుతున్న SIR వెరిఫికేషన్ ప్రక్రియను వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి , కర్నూలు నగర మాజీ మేయర్ బి.వై. రామయ్య తో కలిసి పరిశీలించారు. వార్డు నాయకులు నల్లబోలు గోపాల్ రెడ్డి, బెల్లం మహేశ్వర రెడ్డి గారి ఆధ్వర్యంలో 49, 50 పోలింగ్ బూత్‌లను సందర్శించి, వెరిఫికేషన్ ప్రక్రియ సక్రమంగా జరుగుతున్న తీరును పరిశీలించారుఈ సందర్భంగా కాటసాని రామభూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ, “ప్రతి ఓటు ఎంతో విలువైనది. ప్రతి ఓటరు తమ ఓటు వివరాలను తప్పనిసరిగా మీ బి ఎల్ ఓ ద్వారా పరిశీలించుకుని, అవసరమైన వెరిఫికేషన్ పూర్తి చేయాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ఓటు హక్కును కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ చైతన్యంతో ముందుకు రావాలి“ అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ 19వ వార్డు నాయకులు,పార్టీ నాయకులు వైఎస్ఆర్సిపి మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# చదువే అసలైన సంపద

**వర్గీకరణ ఫలాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి**

**ఎమ్మార్పీఎస్ దాస్ పిలుపు**

**ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు**

**ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం**






**అనంతపురం రూరల్, జూలై 07,(రిపబ్లిక్ న్యూస్):**
సామాజిక న్యాయం కోసం దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడు దాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యమ నాయకులు సామాజిక న్యాయం, విద్య, రిజర్వేషన్ల పరిరక్షణ, విద్యార్థుల భవిష్యత్తు వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

**ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలి**

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకుడు దాస్ మాట్లాడుతూ, షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ ఉద్యమానికి పునాది వేసి, దానిని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత మందకృష్ణ మాదిగదేనని కొనియాడారు. వర్గీకరణ కోసం ఎన్నో ఏళ్లుగా జరిగిన ఉద్యమ ఫలితంగా లభిస్తున్న అవకాశాలను షెడ్యూల్డ్ కులాల విద్యార్థులు, యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ అనేది కేవలం ఒక ప్రభుత్వ నిర్ణయం కాదని, వేలాది మంది చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాన్ని చదువుగా మార్చుకోవాలని, విద్య ద్వారానే సమాజంలో గౌరవం, ఉద్యోగం, ఆర్థిక స్థిరత్వం లభిస్తాయని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చెడు అలవాట్లకు బానిసలు కాకుండా తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

**సామాజిక వెనుకబాటుతనాన్ని అధిగమించే శక్తి విద్యకే ఉంది**

డాక్టర్ భీమ్రావ్ రామ్‌జీ అంబేద్కర్ జీవితాన్ని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని దాస్ సూచించారు. అంబేద్కర్ విద్యను ఆయుధంగా మార్చుకొని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని, ఆయన చూపిన మార్గంలో నడిస్తేనే సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. “ చదువే అసలైన సంపద “ అని అంబేద్కర్ అన్న అంశాలను ప్రతి కుటుంబం ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారిని ఉన్నత విద్య చదివించేందుకు అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కోరారు. పేదరికం, సామాజిక వెనుకబాటుతనాన్ని అధిగమించే శక్తి విద్యకే ఉందని, రిజర్వేషన్ ద్వారా ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. సామాజిక సమానత్వం, హక్కుల పరిరక్షణ, విద్యా సాధికారత కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిరంతరం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. మందకృష్ణ మాదిగ ఆశయాలను గ్రామీణ స్థాయి నుంచి ప్రతి విద్యార్థికి చేరవేసేందుకు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ నాయకులు, మాదిగ మహిళా సమాఖ్య ప్రతినిధులు, ఎమ్మార్పీఎస్ విద్యార్థి విభాగం నాయకులు, ఉద్యమ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మందకృష్ణ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యమ వందనాలు సమర్పించారు.

# భక్తిశ్రద్ధలతో లాల్సా వలి స్వామి జియారత్



**మహానంది, జూలై 7,( రిపబ్లిక్ న్యూస్)**
మహానంది మండలం బసాపురం గ్రామంలో లాల్సా వలి స్వామి జియారత్ వేడుకలు మంగళవారం ముగిశాయి. మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. సోమవారం రాత్రి స్వామివారిని దర్శించుకుని పూల సూచికలు సమర్పించి,ప్రత్యేక ప్రార్థనలు (ఫాతేహాలు) నిర్వహించుకుని ముక్కులు చెల్లించుకున్నారు.లాల్సా వలి స్వామి పీరు ఊరేగింపు వేడుకను తిలకించేందుకు పలు ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో కులమతాలకు అతీతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.





# మహానంది మండలంలో జనగణన ప్రారంభం



**మహానంది, జూలై 7, (రిపబ్లిక్ న్యూస్)**
మహానంది మండలంలోని బొల్లవరం, తిమ్మాపురం బుక్కాపురం, తమ్మడపల్లె, గోపవరం గ్రామాల్లో జనగణన చేపట్టినట్లు తహాశీల్దార్ రమాదేవి పేర్కొన్నారు. మంగళవారం తహసిల్దార్ మాట్లాడుతూ.. జనగణన సెన్సెస్ రాష్ట్రంలో ఫ్రీ టెస్ట్ ట్రయల్ రన్ అర్బన్ (పట్టణం)లో భాగంగా విశాఖపట్నం నందు చేపట్టినట్లు తెలిపారు. మండలంలో సోమవారం నుండి ప్రారంభమైందన్నారు. మహానంది మండల ఉపాధ్యాయులు మండలంలోని ఎంపిక చేసిన గ్రామాల్లో జనగణన చేపట్టగా ఆర్ఐ సుబ్బారావు పర్యవేక్షించారు. జన గణనకు సంబంధించి వివరాలు సేకరిస్తున్న ఉపాధ్యాయులకు ఆర్ఐ సూచనలు చేశారు.

# రిత్విక జ్ఞాపకాలతో .. తండ్రి అస్వస్థత

## బాధిత కుటుంబానికి రూ.50 వేల సాయం



**అనంతపురం ప్రతినిధి,జూలై 07,(రిపబ్లిక్ న్యూస్):**
నాలుగేళ్లు కూడా నిండని చిన్నారి రిత్విక హత్య ఘటనతో తీవ్ర విషాదంలో మునిగిపోయిన ఆమె తండ్రి రామాచారి ఆ బాధను తట్టుకోలేక అస్వస్థతకు గురై పులివెందుల ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్వర్ణకార కార్మికులు, వర్తకులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఆస్పత్రికి వెళ్లి రామాచారిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వీబీ భాస్కర్ బాబు రూ. 50 వేల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వీబీ భాస్కర్ బాబు,పులివెందుల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నూరుల్లా,పులివెందుల నియోజకవర్గ సీనియర్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకుడు సనత్ కుమార్ ఆచారి,అనంతపురం జిల్లా స్వర్ణకార కార్మిక వర్తక సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి ముష్టూర్ శ్రీనివాస్ ఆచారి మాట్లాడారు. కన్నబిడ్డను కోల్పోయిన బాధలో రామాచారి ఆరోగ్యాన్ని కూడా పట్టించుకోకుండా ఆస్పత్రి పాలవడం హృదయ విదారకమన్నారు. చిన్నారి రిత్విక హత్య కేసులో నిందితురాలు స్వాతికి చట్టప్రకారం శిక్ష పడేలా బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కులమతాలకు అతీతంగా రామాచారి కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా స్వర్ణకార సంఘం అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విశ్వబ్రాహ్మణ సంఘం బాధిత కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. అనంతరం సంఘం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. పరామర్శించేందుకు వచ్చిన వారిలో ప్రకాష్ ఆచారి, బొల్లు రవి, అమానుల్లా, కృష్ణమాచారి, షబ్బీర్, ఈశ్వరయ్య, ఖాదర్, మహేష్ ఆచారి, లోకేష్ ఆచారి, షాకీర్‌తో పాటు స్వర్ణకార కార్మికులు, వర్తకులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఉన్నారు.

# కూటమి పాలనలో అరాచకాలు పెరిగాయి

**ఎస్వీ మోహన్ రెడ్డి**

**లాకప్ డెత్‌లు, అక్రమ కేసులు, పోలీసు వ్యవస్థ దుర్వినియోగంపై వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడి విమర్శలు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 7)**
రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అరాచక పాలన కొనసాగుతోందని వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి ఆరోపించారు. పోలీసు వ్యవస్థను అడ్డు పెట్టుకుని కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని విమర్శించారు.
కర్నూలులో మీడియాతో మాట్లాడిన ఆయన, రాష్ట్ర పోలీసు వ్యవస్థ ప్రతిష్ఠ దెబ్బతింటోందని, దీనికి ముఖ్యమంత్రి , మంత్రి , ఉప ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని అన్నారు.రాష్ట్రంలో లాకప్ మరణాలు పెరుగుతున్నాయని, ప్రజల హక్కులను ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ప్రశ్నించిన రావణ్‌పై దేశద్రోహం సహా పలు కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు.సాయి కృష్ణ లాకప్ మరణం కేసులో పూర్తి స్థాయి సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వాస్తవాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే క్రాంతికుమార్ ఆత్మహత్య వ్యవహారంలోనూ ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు.
ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన నాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని, కెవి రెడ్డి కుటుంబ సభ్యులతో పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజల భద్రత, హక్కులు ప్రమాదంలో పడ్డాయని అన్నారు.
మాజీ మంత్రులపై దాడులు జరుగుతున్నప్పటికీ పోలీసులు స్పందించడం లేదని, వైఎస్ఆర్సీపీ నాయకులను లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.
రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.
అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజలు ప్రశ్నిస్తున్నారని, విద్యార్థులు, తల్లిదండ్రులు కూడా ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని ఎస్వీ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

# చిప్పగిరి లో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ బంగారు రాజు తనిఖీ









**చిప్పగిరి, జూలై, 7,( రిపబ్లిక్ న్యూస్)**
చిప్పగిరి మండలం నందు మంగళవారం చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ బంగారు రాజు వివిధ అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలో సక్రమంగా అవుతున్నాయా అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, వెలుగు ఆఫీస్, అగ్రికల్చర్ ఆఫీస్, కేజీబీవీపీ స్కూల్, అంగన్వాడి సెంటర్ హౌసింగ్, పనులు జరుగుతున్న సెంటర్ ను తనిఖీలు చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అల్లా బకాస్, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, అగ్రికల్చర్ ఏవో శ్రీరామ్ ప్రవీణ్, ఎంఈఓ సావిత్రమ్మ, పంచాయతీరాజ్ ఏఈ సోమప్ప, వెలుగు ఏపీఎం నాగార్జున, సిపిడిఓ నరసమ్మ, ఐసీడీసీ సూపర్వైజర్ వీరమ్మ, హౌసింగ్ ఏఈ విజయరాజు, వర్క్ ఇన్స్పెక్టర్ కుమార్, ఏపీవో జుబేర అహ్మద్, పంచాయతీ సెక్రెటరీ సిసింద్రీ , కేజీబీవీ స్కూల్ ప్రిన్సిపల్ సౌజన్య, ఆస్పిరేషనల్ బ్లాక్ నరసింహులు, ఏవో శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ రామబ్రహ్మం, జూనియర్ అసిస్టెంట్ సంజీవ్ , ఏఈఓ రమాదేవి, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, పంచాయతీ సెక్రెటరీలు ప్రమీల, సురేంద్ర,నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములు దురాక్రమణ కాకుండా అధికారులే అడ్డుకోవాలి.





**రైల్వే కోడూరు జూలై 7 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలంలోని వై కోట గ్రామ రెవెన్యూ పొలం 1066 సర్వే నెంబర్లలో దాదాపు 524 ఎకరాలు ఉండగా మొత్తం భూ కబ్జాదారుల ఆక్రమంలో ఉండి 30 ఎకరాలు మాత్రం దళితులు గత 20 సంవత్సరాలుగా భూములను అనుభవిస్తూ కొండలు పిండి చేసి పంటలు పండించుకుంటూ సదరు భూమిని ఆధీనంలో ఉంచుకొని ఉండగా కొందరు పార్టీ అధికారంలోకి రాగానే మా భూములు పై కన్నేసి భూములు ఆక్రమించేందుకు సకల రాజకీయ ప్రయత్నాలు చేసి జెసిబి యంత్రాలతో చదును చేస్తుండగా దళితులమైన మేము భూమి వద్దకు వెళ్లి అడ్డుకున్నామని మా భూములు మాకు చెందేలా తాసిల్దార్ ఆకుల సిద్దేశ్వర రావు చర్యలు తీసుకోవాలని సిపిఐ ఏరియా కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ఆధ్వర్యంలో ఓబులవారిపల్లి తాసిల్దార్ కు మంగళవారం స్థానిక కార్యాలయం ఎదుట.వినతిపత్రం అందజేశారు రెవెన్యూ అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే అన్ని ప్రాంతాల కామ్రేడ్ లను ఏకం చేసి స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ఎదుట కార్యాలయం ముట్టడి చేస్తామని రెవిన్యూ అధికారులకు హెచ్చరిక చేయడం జరిగినది అధికారులు చిత్తశుద్ధితో పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలని చిన్నయ్య ఈ సందర్భంగా అధికారులను కోరారు, కొందరు బడ రాజకీయ నాయకులు అధికార దాహంతో తన పబ్బం గడుపుకునేందుకు భూకంక్షతో పేదల భూములు అధికారులకు ప్రలోభాలు చూపించి పేదలకు అన్యాయం చేసేందుకు వెనుకాడటం లేదని ఈ విషయాన్ని రెవిన్యూ అధికారులు దృష్టిలో పెట్టుకొని పేదలకు వ్యవసాయ పొలాలు, ఇల్లు లేని నిరుపేదలకు పక్కా గృహాలు మంజూరు చేయించి అన్ని విధాల పేదలను ఆదుకోవాలని చిన్నయ్య అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంతోనే ఏపీ అభివృద్ధి సాధ్యం : గల్లా శ్రీధర్





**రైల్వే కోడూరు జూలై 7 రిపబ్లిక్ న్యూస్.**
రైల్వే కోడూరు నియోజకవర్గం ముక్కవారి పల్లి. రెవిన్యూ విలేజ్ లో విబిజి రాంజీ గ్రామీణ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమని బిజెపి సీనియర్ నాయకులు. అన్నమయ్య జిల్లా మాజీ ఎం ఎస్ ఎం ఈ మరియు ప్యాప్సియా ఎమ్మెస్ ఏం జిల్లా కోఆర్డినేటర్.గల్లా శ్రీధర్ అన్నారు సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు కేంద్ర మంత్రులు హాజరైన ఈ మహాసభ సూపర్ సక్సెస్ గా విజయవంతమైనందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు మన ఆదర్శ ప్రధానమంత్రి ప్రపంచ దేశాలు మెచ్చిన భారత ముద్దుబిడ్డ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ రాంజీ వి బి జి గ్రామీణ పథకాన్ని మన రైల్వే కోడూరు ప్రాంతంలో ప్రారంభించడం దేశంలోనే ఇదో మహోన్నతమైన ఘట్టమని ఈ సువర్ణ అవకాశాన్ని ఆంధ్ర ప్రజలు అంద్ది పుచ్చుకొని దేశంలోనే ముక్కవారిపల్లెకు మరియు ఓబులవారిపల్లి మండలానికి ఒక దిక్సూచిగా గొప్ప పేరు ప్రఖ్యాతలు రావడం వెనుక ఈ సభను సక్సెస్ చేసిన మన ప్రియతమ నాయకులు టిడిపి ఇన్చార్జి కూడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి ధన్యవాదములు తెలుపుతున్నామని రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజల తరఫున ప్రజలు ఈ సభకు సక్సెస్ సాధనకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి కూటమి నాయకులు కార్యకర్తలకు ముక్కారూపానంద రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు బిజెపి హయంలో భారతదేశం అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతుందన్నారు ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్ మరియు మంత్రి సతీష్ కుమార్ పెమ్మసాని చంద్రశేఖర్ మరి కొంతమంది వచ్చి సభను ఎంతో విజయవంతం చేసినారని వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు

# 'రేపటి' భవితకు చేయూత

## జర్నలిస్టు కుటుంబానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ అండ

**అనంతపురం / ఉరవకొండ, జూలై 07,(రిపబ్లిక్ న్యూస్):**పేద జర్నలిస్టుల కుటుంబాలకు మానవత్వంతో అందించే సాయం.. వారి పిల్లల 'రేపటి'బంగారు భవితకు కొండంత అండగా నిలుస్తుందని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు పేర్కొన్నారు. గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉరవకొండ హెచ్ఎం టీవీ రిపోర్టర్ నాగరాజు కుటుంబసభ్యులను మంగళవారం ఉరవకొండలో ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పరామర్శించారు. ఇంటి పెద్దను కోల్పోయి.. తాము శూన్యంలో బతుకుతున్నామని కన్నీటిపర్యంతమైన రిపోర్టర్ నాగరాజు భార్య, కుమారుడికి ఏపీడబ్ల్యూజేఎఫ్ తప్పక అండగా ఉంటుందని రామాంజినేయులు భరోసా ఇచ్చారు.



**కటిక చీకటి కూడా బాధిత జర్నలిస్టు కుటుంబాల్లో 'రేపటి' ఆశా కిరణమే**

ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి మేరకు బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ పల్లె కృష్ణ కిషోర్ రెడ్డి మానవత్వంతో స్పందించారని, నాగరాజు కుమారుడి ఏడాది చదువుకు అవసరమైన ప్రైవేటు స్కూల్ ఫీజు నగదును పల్లె కుటుంబం తరఫున ఏపీడబ్ల్యూజేఎఫ్ నేత రామాంజినేయులు విద్యార్థి తల్లికి అందజేశారు. 'పల్లె కుటుంబం అందించిన సాయం.. కేవలం ఫీజు మాత్రమే కాదని.. ఒక జర్నలిస్టు బిడ్డ భవిష్యత్తుకు ఇచ్చిన భరోసా'అని ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఏ జర్నలిస్ట్ కుటుంబాన్ని కూడా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఒంటరిగా వదిలిపెట్టబోదని చెప్పేందుకు ఇలాంటి సంఘటనలే నిదర్శనమన్నారు. తండ్రి ఆ కుటుంబానికి దూరమైనా.. సమాజం, మానవతావాదులు ఇచ్చిన ఈ ఆపన్నహస్తం ఆ కుటుంబానికి కొండంత ధైర్యమని పేర్కొన్నారు. ఇకపై ఆ చిన్నారి కళ్లలో కన్నీళ్లకు బదులు చదువుపై ఆశలు మెరవాలని ఆకాంక్షించారు. మనిషి కోసం మనిషి.. జర్నలిస్టు కోసం జర్నలిస్టులు నిలబడి సాయం అందిస్తే.. కటిక చీకటి కూడా బాధిత జర్నలిస్టు కుటుంబాల్లో 'రేపటి'ఆశా కిరణమే అవుతుందని ఈ మానవీయ చేయూత రుజువు చేసిందని రేపటి రామాంజినేయులు పిలుపునిచ్చారు.

# జర్షితకు వరల్డ్ రికార్డ్స్ బుక్‌లో చోటు

## చిన్నారి ప్రతిభకు జేసీ ప్రభాకర్ రెడ్డి ప్రశంసలు



**అనంతపురం/తాడిపత్రి, జూలై 07, (రిపబ్లిక్ న్యూస్):**
అతి చిన్న వయసులోనే అద్భుతమైన కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి అందరి ప్రశంసలు అందుకుని వరల్డ్ రికార్డ్స్ బుక్ ఆఫ్ ఇండియాలో స్థానం సంపాదించుకుంది.తాడిపత్రికి చెందిన ఏడేళ్ల చిన్నారి జర్షిత అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. కేవలం రెండేళ్ల వ్యవధిలోనే 100 కూచిపూడి నృత్య ప్రదర్శనలు విజయవంతంగా పూర్తి చేసింది.వందన డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువులు ప్రవీణ్, వందనల శిక్షణలో నృత్యాభ్యాసం చేసిన జర్షిత, ఈ ఏడాది మే 24న ఇండోనేషియాలోని బాలిలో తన 100వ కూచిపూడి ప్రదర్శనను విజయవంతంగా ఇచ్చింది. ఈ విశిష్ట విజయాన్ని గుర్తించిన వరల్డ్ రికార్డ్స్ బుక్ ఆఫ్ ఇండియా సంస్థ ఆమెకు అధికారిక గుర్తింపు పత్రాన్ని (సర్టిఫికెట్) అందజేసింది.ఈ సందర్భంగా తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి చిన్నారి జర్షితను, ఆమె గురువులు ప్రవీణ్, వందనలను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారు

**రూ.120 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు**
**ఉచిత పంటల బీమాకు మంగళం పాడిన బాబు**
**52 టీఎంసీలు వస్తే ఒక్క ఎకరాకైనా నీళ్లిచ్చారా**
**రైతాంగాన్ని ముక్కలు చేసిన కూటమి ప్రభుత్వం**
**జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం ప్రతినిధి, జూలై 07,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారు వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదుకునేవారు లేక రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**రూ.120 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ పెండింగ్‌లో ఉంది**

వ్యవసాయానికి పెద్ద పీట వేస్తాం.. రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటాం..విత్తనాలు, ఎరువులు అందిస్తాం అని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి లేదన్నారు. 'రెండేళ్లుగా అతివృష్టి, అనావృష్టి వల్ల పంటలు దెబ్బతిన్నాయి. వైఎస్ జగన్ హయాంలో ఎప్పటికప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందేది. కానీ రెండేళ్లుగా ఈ ప్రభుత్వం ఇవ్వలేదు. కరువు మండలాలుగా ప్రకటించినా, పంటలు దెబ్బతిన్నా బీమా రూపంలో ఆర్థికసాయం ఇవ్వలేదు. వైఎస్ జగన్ హయాంలో ఉచిత పంటల బీమా అమలు చేస్తే ఈ ప్రభుత్వం మంగళం పాడింది. కూటమి అధికారంలోకి వచ్చాక రైతులతో ప్రీమియం కట్టించుకున్నా ఇన్సూరెన్స్ ఇవ్వలేదు. అనంతపురం జిల్లాలో రెండేళ్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు రూ.120 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ పెండింగ్‌లో ఉంది. ఇన్సూరెన్స్ కూడా అదిగో..ఇదిగో అంటున్నా రైతులకు ఒక్క రూపాయి అందలేదు. అదే వైఎస్ జగన్ హయాంలో ఐదేళ్లలో రూ.1160 కోట్లు పంటల బీమా అందజేశాం. రూ.436 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అందజేశాం అని అన్నారు.

**1 లక్షా 38 వేల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగయ్యాయి.**

ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నా దాన్ని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలో ప్రభుత్వానికి ముందుచూపు లేకుండాపోయింది. కార్తెలు ముగుస్తున్నా రైతులను పట్టించుకునే నాథులు కరువయ్యారు. అనంతపురం జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 8 లక్షల 65 వేల ఎకరాలుంటే ఇప్పటి వరకు కేవలం 1 లక్షా 38 వేల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగయ్యాయి. సాధారణ సాగులో సగం వేరుశనగ పంటను పెడతారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో లక్ష నుంచి 1.50 లక్షల క్వింటాళ్లు విత్తన వేరుశనగ సబ్సిడీతో అందిస్తే ఈ ప్రభుత్వం వచ్చాక కుదించారు. ఈ ఖరీఫ్‌లో 56 వేల క్వింటాళ్లు అందిస్తామని చెప్పి 25 వేల క్వింటాళ్లు కూడా అందించలేదు. సరఫరా చేసిన వాటిలో కూడా నాసిరకం ఉన్నాయి. మరోవైపు ఎరువుల ధరలు పెరిగాయి. రూ.150 నుంచి రూ.200 అధిక ధరకు యూరియా అమ్ముతున్నారు. దీని వల్ల చిన్న, సన్నకారు రైతులపై ఆర్థికభారం పడుతోంది. గతంలో 3 వేల క్వింటాళ్ల వరకు కందులు సరఫరా చేస్తే నేడు 1200 క్వింటాళ్లు మాత్రమే సరఫరా అయ్యింది.

**ప్రభుత్వమే బీమా ప్రీమియం కట్టి రైతులకు మానసిక ధైర్యం ఇవ్వాలి**

వేరుశనగ గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పటి వరకు కేవలం 6.7 శాతం మాత్రమే సాగు అయ్యింది. అధికారిక లెక్కల ప్రకారమే జిల్లాలో 7 లక్షల 10 వేల ఎకరాలు బీడుగా ఉంది. మరోవైపు తుంగభద్ర జలాల ఆధారంగా రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో



నార్లు వేసుకున్న రైతుల పరిస్థితి అయోమయంగా ఉంది. ఇలాంటి కష్టకాలంలో ప్రజాప్రతినిధులు మాటలకు, రాజకీయాలకే పరిమితం అవుతున్నారు. రైతులను ఆదుకునే విషయంలో చొరవ చూపడం లేదు. మరోవైపు సాగు చేసిన పంటలు కూడా వాడు ముఖం పడుతున్నాయి. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అటు సాగు, ఇటు తాగునీటి పరిస్థితులపై ప్రజాప్రతినిధులకు చీమకుట్టినట్టు కూడా లేదు. ప్రతిపక్ష పార్టీలు గొంతెత్తుతున్నా.. పత్రికల్లో కథనాలు వస్తున్నా పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు రాని పరిస్థితులు ఉన్నాయి. గతంలో పంటల బీమాకు సంబంధించి క్రాప్‌లోన్ తీసుకునే సమయంలోనే రైతుల వాటాను ప్రభుత్వం చెల్లించేది. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక ఉచిత పంటల బీమాకు మంగళం పాడింది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటల బీమా నోటిఫికేషన్‌ను సోమవారం విడుదల చేశారు. వాతావరణ బీమాకు జూలై 15వ తేదీ.. అంటే మరో ఏడు రోజులు మాత్రమే గడువు పెట్టారు. అసలు ఎకరాకు ఎంత కట్టాలో కూడా తెలియని పరిస్థితి. ఈ సమయంలో లక్షలాది మంది రైతులు తమ ప్రీమియం వాటాను కట్టడానికి బ్యాంకుల చుట్టూ తిరగాలి. ప్రస్తుతం రైతులు ప్రీమియం కట్టుకోలేరు. ప్రభుత్వమే బీమా ప్రీమియం కట్టి రైతులకు మానసిక ధైర్యం ఇవ్వాలి.

**రెండేళ్లుగా రైతులను ఆదుకునే వారు కరువయ్యారు.**

భార్యాపిల్లలను పోషించుకోలేక.. పంట సాగు కోసం చేసిన అప్పు తీర్చే మార్గం లేక రెండేళ్లలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 160 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఒక్క అనంతపురం జిల్లాలోనే 75 మందికి పైగా అన్నదాతలు తనువుచాలించారు. రైతు కుటుంబాలకు రూ.7 లక్షల చొప్పున ఆర్థిక సాయం ఇవ్వాల్సి ఉంటే చంద్రబాబు ప్రభుత్వం ఒక్కరికీ ఇవ్వలేదు. కనీసం డివిజన్ స్థాయిలో త్రీమన్ కమిటీ బాధిత కుటుంబాలను కలిసి నివేదికలు తయారు చేయకపోవడం ఎంత దౌర్భాగ్యం? ఇదేనా రైతుల పట్ల మీకున్న చిత్తశుద్ధి? ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు ఉన్నారు. ఇందులో ముగ్గురు మంత్రులు. ఆర్థికశాఖ మంత్రి కూడా మన జిల్లావాసే. వ్యవసాయానికి హబ్ చేస్తామనే చోటే రైతు ఆత్మహత్యలా? హంద్రీనీవా నుంచి 52 టీఎంసీలు తెచ్చామని గొప్పగా అంటున్నారు. సంతోషమే. మరి ఆ నీళ్లు ఎక్కడున్నాయి? ఒక్క ఎకరా అయినా సాగు చేశారా? ఉమ్మడి జిల్లాలోని 160 చెరువులకు ఇచ్చామంటున్నారు. ఎన్ని చెరువులు పూర్తిగా నింపారు? ఎక్కడ ఎంత పంటలు పండించారు? వాస్తవానికి హంద్రీనీవా కింద 6.3 లక్షల ఎకరాలు ఆయకట్టు ఉంటే ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3.48 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇది కూడా 40 టీఎంసీల లెక్కతోనే..! మరి ఇప్పుడు 52 టీఎంసీలు తెస్తే ఒక్క ఎకరా అయినా పండించారా? నీటి లెక్కలపై కనీసం ఒక సమీక్ష నిర్వహించారా?.

**నగరానికి బురదనీరు సరఫరా చేసే పరిస్థితి వచ్చింది**

జిల్లాలోని ప్రజాప్రతినిధులు వాళ్ల రాజకీయాలు, వ్యక్తిగత ఆదాయాల కోసం మాత్రమే పని చేస్తున్నారు. హంద్రీనీవా నీటి సరఫరా ఆగిపోయే సమయంలోనే నేను కలెక్టర్‌ను కలిశా. భవిష్యత్ నీటి కష్టాలను తెలియజేశా. ఈ రోజు అనంతపురం, ఉరవకొండ నియోజకవర్గాలతో పాటు సత్యసాయి, శ్రీరామిరెడ్డి పథకాలకు నీటి కష్టాలు వస్తున్నాయి. పీఏబీఆర్‌లో 2 టీఎంసీలు కూడా లేవు. అనంతపురం నగరానికి బురదనీరు సరఫరా చేసే పరిస్థితి వచ్చింది. ఇక తుంగభద్ర డ్యాంలో కూడా 9 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఇప్పటికే హెచ్‌ఎల్‌సీ కింద సాగుకు నీళ్లు ఉండవు..తాగునీటి కోసమే వాడుకోవాలని అంటున్నారు. తాగునీటి కష్టాలు రాకూడదంటే పీఏబీఆర్‌లో కనీసం 4 టీఎంసీలు నిల్వ ఉంచండి. అధికారులు, ప్రజాప్రతినిధులకు జిల్లా రైతాంగం తరపున ఒకటే మనవి చేస్తున్నాం. కరువు పరిస్థితులు వస్తే వలసలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోండి. లేనిపక్షంలో రైతాంగం, రైతు కూలీల తరపున కలిసొచ్చే పార్టీలతో పోరాటం చేస్తాం'అని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో వైసీపీ నేతలు నరసింహులు, ఆలమూరు శ్రీనివాసరెడ్డి, వెన్నం శివారెడ్డి పాల్గొన్నారు.

# కొన్యాలలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఘనంగా జన్మదిన వేడుకలు

**ఒక్కడే ఒక్కడే దళిత జాతి సూర్యుడు - ఒక్కడే ఒక్కడూ అన్న మందకృష్ణుడు.**







**హత్నూర:07 జులై 26 ( రిపబ్లిక్ న్యూస్)** కొన్యాల గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. గంధగల్ల ప్రసాద్ మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి సమస్యను పరిష్కరించే నాయకుడు ఒకే ఒక్కడు శ్రీ మందకృష్ణ మాదిగ గారు 30 ఏళ్ల నుండి అలుపెరుగని పోరాటం చేసి ప్రభుత్వాలు ఇవ్వని హక్కులను పోరాడి సాధించిన పేదల సమస్యను పాలకుల ముందు ఉంచి పరిష్కారాలు సాధించిన సంక్షేమ పథకాలను ప్రజల గడపకు చేర్చిన మహానేత శ్రీ మందకృష్ణ మాదిగ. ప్రభుత్వాల మెడలు వంచి ఏబిసిడి వర్గీకరణ సాధించిన మహనీయుడు మన మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లన్న గారి శ్రీకాంత్ రెడ్డి, వీరారెడ్డి, బేగరి రాజు, కంది ప్రభు, కురుమ సంఘం అధ్యక్షుడు పోశయ్య, గంగారం, సారొల గోపాల్, మాల మహానాడు మండల అధ్యక్షుడు పాల్వంచ రాజీవ్ గాంధీ, కంది ఆనంద్, తుమ్మల రాజు, యూత్ ప్రెసిడెంట్ ఎర్రుల సురేష్, తుమ్మల సామెల్, ఎర్రుల అరుణ్, గంధగళ్ళ ఇర్మియ,మాదారం ప్రభు, తుమ్మల ప్రేమ్ కుమార్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# "నీకు, దమ్ము ధైర్యం ఉంటే రాజీనామా చెయ్"

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్కు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌సవాల్**

**రాయికల్ పట్టణం జూలై,07 ( రిపబ్లిక్ న్యూస్)** నీకు దమ్ము ధైర్యం ఉంటే రాజీనామా చెయ్ అని మంత్రి అడ్లురి లక్ష్మణ్ కుమార్ సవాలు విసిరిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
ఈ రోజు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జగిత్యాల జిల్లా బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌తో పాటు ఇతర వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్లలో జరిగిన అవినీతి మరియు స్కామ్‌లను గత వారం వారి నాయకులు హరీష్ రావు, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ బయటపెట్టారని చెప్పారు.
అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చినప్పుడు, ప్రభుత్వంలో ఉన్నవారు తాము నిజాయితీగా, పారదర్శకంగా ఉన్నామని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. ప్రజల సొమ్ముకు ప్రతి పైసాకి ప్రభుత్వం జవాబుదారీగా ఉండాలని పేర్కొన్నారు.
వాస్తవాలు ఒకలా ఉంటే, ప్రభుత్వం కేవలం గాలి మాటలు మరియు సవాళ్లు విసురుతోందని విమర్శించారు.సవాళ్లను స్వీకరించి చర్చకు వెళ్దామనుకున్న హరీష్ రావు, ప్రవీణ్ కుమార్, మరియు ఇతర నాయకులను తెలంగాణ భవన్‌లో పోలీసులు నిర్బంధించారని ఆరోపించారు.
నిజంగా ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే తాము చెప్పిన ప్రదేశానికి (సోమాజిగూడ ప్రెస్ క్లబ్) చర్చకు రావాలని, తాము అన్ని ఆధారాలతో నిరూపించడానికి సిద్ధంగా



ఉన్నామని సవాల్ విసిరారు.
తెలంగాణ లీడ్‌క్యాప్ సంస్థకు సంబంధించిన వారు కూడా తమకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ విషయమై వారు హైకోర్టును ఆశ్రయించగా, కోర్టు వారి జీవోను గౌరవిస్తూ ఆ టెండర్లను రద్దు చేసిందని తెలిపారు.మూడు సార్లు హైకోర్టు ఆదేశాలు వచ్చినప్పటికీ, వాటన్నింటినీ పక్కనబెట్టి గుజరాత్‌కు చెందిన 'మఫత్‌లాల్' కంపెనీతో పాటు ఇతర రాష్ట్రాల కంపెనీలకు కాంట్రాక్టులు కట్టబెట్టారని ఆరోపించారు
వందల కోట్ల రూపాయల కమిషన్ల కోసమే కక్కుర్తి పడి ఈ కాంట్రాక్టులను ఇతర రాష్ట్రాల కంపెనీలకు ఇచ్చారని ఆయన విమర్శించారు పీఎంయూ తీసుకురావడం వల్ల 40 వేల చేనేత కార్మికుల కుటుంబాలు, వేలాది మంది చర్మకారుల (ఎస్సీల) ఉపాధి దెబ్బతిందని ఆరోపించారు.
స్థానిక సామాజిక వర్గాలకు లభించాల్సిన పనులను నిలిపివేసి, గుజరాత్‌కు చెందిన కంపెనీలకు ఆ పనులను కట్టబెట్టారని విమర్శించారు.
ఈ టెండర్ల ప్రక్రియలో వందల కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని, ఇది కేవలం ఆరోపణ మాత్రమే కాదు, ముమ్మాటికీ నిజమని పేర్కొన్నారు.
ఈ టెండర్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి పేపర్‌ను ప్రజల ముందు ఉంచాలని లేదా ప్రెస్ మీట్ పెట్టి తాము చేసిన ఆరోపణలు ఎలా తప్పో నిరూపించాలని సవాల్ విసిరారు. దొంగల్లా పారిపోకుండా నిజాయితీని చాటుకోవాలని అన్నారు.
ఇది ప్రజా ధనమని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన బడ్జెట్ అని గుర్తుచేశారు. ఈ వర్గాల ఓట్లు, రిజర్వేషన్ల ద్వారానే పదవులు పొంది, ఇప్పుడు వారి నోరే కొట్టడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు.
ఈ అంశాలకు సంబంధించి మీకు ఇంకేదైనా అదనపు సమాచారం లేదా సహాయం కావాలా..
తెలంగాణ రాష్ట్రంలో సుమారు 40 వేల నేత కార్మిక కుటుంబాలు ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నాయి. వారి సంక్షేమం కోసం గత ప్రభుత్వం ప్రత్యేక జీవోలను తీసుకువచ్చింది.గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ, మోచి కార్మికుల (లిడ్‌క్యాప్) రక్షణ కోసం మరియు వారికి బెల్టులు, షూలు, టైలు వంటి సరఫరా ఆర్డర్లు కేటాయించేలా ఈ జీవోలను తెచ్చారు.ప్రస్తుత ప్రభుత్వం ఈ రెండు జీవోలను పక్కనబెట్టి, జీవో నంబర్ 17ను తీసుకువచ్చిందని ఆరోపించారు. టెండర్ల నిబంధనలను మార్చి, పిఎంయు (గ్రవీఖ) ద్వారా తమకు నచ్చిన వారికి కట్టబెట్టేందుకు మరియు కమీషన్ల కోసమే ఇలా చేశారని పేర్కొన్నారు.గత 10 సంవత్సరాలుగా ఈ సరఫరాలను నమ్ముకున్న టెస్కాబ్ (ఎవంఎశీ) మరియు అనుబంధ వీవర్స్ సొసైటీలకు దీనివల్ల తీవ్ర అన్యాయం జరిగిందని, అందుకే వారు న్యాయం కోసం కోర్టును ఆశ్రయించారని తెలిపారు.

# శోకసంద్రంలో పల్లె కుటుంబం

**లక్ష్మిరెడ్డికి ఘనంగా అంతిమ వీడ్కోలు**

**నివాళులర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే**



**అనంతపురం క్రైమ్, జూలై 07,( రిపబ్లిక్ న్యూస్):** పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి పెద్దనాన్న లక్ష్మిరెడ్డి అనారోగ్యంతో సోమవారం కన్నుమూశారు. అనంతపురం నగరంలోని శాంతినగర్ గౌరవ్ గార్డెన్ నివాసంలో ఆయన భౌతికకాయానికి కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి లక్ష్మిరెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుడి కుమారుడు స్వరూప్, కుమార్తెలు చంద్రిక, మాధవిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు.తర్వాత అనంతపురం మండలం ఆలమూరు రోడ్డులోని పల్లె వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన అంత్యక్రియల్లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, సౌభాగ్యరాణి కుటుంబ సభ్యులు పాల్గొని చివరి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు స్వరూప్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, లక్ష్మిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.కార్యక్రమంలో పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు, కళాశాల ఉద్యోగులు, సిబ్బంది, బంధువులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలకు శ్రీహరి భజన బృందం



**శ్రీ సత్య సాయి / ధర్మవరం, జూలై 07,(రిపబ్లిక్ న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన తిరుమలలో నిర్వహించనున్న అఖండ హరినామ సంకీర్తనల్లో పాల్గొనేందుకు ధర్మవరం పట్టణానికి చెందిన శ్రీహరి భజన బృందానికి అవకాశం లభించినట్లు ధర్మాచార్యులు నక్కల వెంకటేష్ తెలిపారు.

**సంకీర్తనల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలి**

అఖండ హరినామ సంకీర్తనల్లో పాల్గొనే భజన బృంద సభ్యులకు టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఒక రోజు శ్రీవారి దర్శనం, అతిథి గృహంలో వసతి, రాను- పోను రవాణా ఖర్చులను కూడా టీటీడీయే భరిస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం శ్రీహరి భజన బృంద సభ్యులు పి. రత్నమయ్య, సుబ్బయ్య, నారాయణరెడ్డి, భక్తాంజనేయులు, ఓబులేసు, ఎల్. నారాయణస్వామి, టి. రత్నమయ్య, నాగమణి, గంగమ్మ, లక్ష్మీనరసింహమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా భజన బృంద సభ్యులు తిరుమలలో జరిగే అఖండ హరినామ సంకీర్తనల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు పొందాలని ధర్మాచార్యులు నక్కల వెంకటేష్ ఆకాంక్షించారు. కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తును ఆయన శ్రీహరి భజన బృంద సభ్యులకు అందజేశారు.

# జనాభా పెరిగితే తట్టుకోగలమా ?

**జూలై 07 (రిపబ్లిక్ న్యూస్):**
ఎన్నికల ముందు నేతలు ఇచ్చే హామీలన్నీ ఓట్ల కోసం అని ప్రజలు గుర్తించనంత వరకు ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతూనే ఉంటుంది. అధికారంలోకి వచ్చాక సొంత ఎజెండాతో సాగుతారు. ఓట్ల కోసం తప్ప ప్రజలపై లేదా రాష్ట్రం, దేశంపై ప్రేమతో ఏ రాజకీయ నాయకుడు పనిచేయరని గుర్తించాలి. ఎపిలో చంద్రబాబు జనాభా విషయంలో చేస్తున్న విన్యాసం ఇదే. కేవలం మైనార్టీ ఓట్లను గంపగుత్తగా లాగేసేందుకు అధికా జనాభా కావాలి, పిల్లను కనండి, డబ్బులు ఇస్తాను అంటున్నారు. ముగ్గురు అంతకన్నా ఎక్కువ ఉన్నవారికి తక్షణం 5వేల సాయం ప్రకటించారు. మరి లోకేశ్ ఒక్క పిల్లాడితోనే ఎందుకు సరిపుచ్చాడు. ఆయనకు ఈ నియమం వర్తించదా? చంద్రబాబు ఇంట్లోనే ఈ పద్దతి లేనప్పుడు రాష్ట్రానికి ఎందుకు అంటగట్టాలన్నది ప్రజలు ఆలోచన చేయాలి. ఇందులో ఏదో మతలబు లేకుండా చంద్రబాబు ప్రకటించరని గుర్తించాలి. ఇకపోతే ఎపిలో అనేక సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. సాయికృష్ణ అనే వ్యక్తిని పోలీసులు తీసుకుని వెళ్లి మాయం చేస్తే అతీగతీ లేదు. ఓ చిన్నారి తప్పిపోతే దిక్కులేదు. రేప్‌లు జరుగుంతుంటే అడిగేవారు లేరు. కేవలం అమరావతి ఒక్కటే ఇప్పుడు లక్ష్యంగా బాబు పాలన సాగిస్తున్నాడు. ఇప్పటికే 33 వేల ఎకరాలు సేకరించినా ఇంకా భూమి కావాలంటూ రైతులను వేధిస్తున్నారు. భూములు ఇచ్చిన వారికి సక్రమంగా ప్లాట్లు ఇచ్చి వారిని సంతోషంగా ఉంచడం లేదు. కేవలం రియల్ వ్యాపారం లక్ష్యంగా బాబు పాలన సాగుతోందని వైసిపి ఆరోపణలు చేస్తోంది. ప్రశ్నించిన వారిని వేధింపులకు గురిచేస్తున్నారని జగన్ విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరచిన పాలకులు అధికారంలోకి రాగానే తమ సొంత ఎజెండా అమలు చేస్తుంటారు. ఇలా ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఎన్నో హామీలు ఇస్తారు. ఉద్యోగాలు, అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాలు, అవినీతి నిర్మూలన వంటి అంశాలపై గొప్ప గొప్ప ప్రకటనలు చేస్తారు. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత వాటిలో చాలా హామీలు మరుగున పడిపోతాయి. అవినీతి అన్నది కేవలం ఉద్యోగులకే పరిమితం అయ్యింది. వారు లంచం తీసుకుంటే పట్టేస్తున్నారు. అలా పట్టుకుంటున్న వారి సంఖ్య ఒక్కశాతం కూడా ఉండదేమో. లంచం లేనిదే పని జరగడం లేదు. లంచాల కోసమే ఉద్యోగాలు ఇచ్చారేమో అనుకోవాలి. ఇకపోతే ఇప్పటికే దేశం అధిక జనాభాతో సతమతం అవుతోంది. ఉన్న జనాభాకు సరిపడా తిండిపెట్టలేక పోతున్నాం. కనీస వసతులు కల్పించలేకపోతున్నాం. విద్య,వైద్యం అందించలేకపోతున్నాం. దేశం అభివృద్ధి చెందాలంటే కనీస వసతులు కలగాలి. పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ప్రజలు కూడా తమ హక్కులతో పాటు బాధ్యతలను విస్మరించకూడదు. ఒకవైపు జవాబుదారీ పాలన, మరోవైపు బాధ్యతగల పౌరసమాజం ఉంటేనే నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది. మనం ఇష్టం



వచ్చినట్లు ప్రవర్తిస్తే, పాలిస్తే నష్టపోయేది రాష్ట్రమే. నష్టం జరిగేది ప్రజలకే తప్ప పాలకులకు కాదు. భారతదేశం ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఎదిగింది. 145 కోట్ల జనాభాతో సతమతమవుతోంది. యువశక్తి, సహజ వనరులు, మేథో సంపత్తి, సాంకేతిక నైపుణ్యం వంటి అనేక బలాలు మనకు ఉన్నా, అడుక్కు తిన్నట్లుగా ప్రజల జీవితాలు సాగుతున్నాయి. విద్య, ఆరోగ్యం, పారిశుద్ధం, పర్యావరణం వంటి విషయాల్లో వెనకబడి ఉన్నాం. అవినీతి ఊడలు దిగుతోంది. దీనికి కారణం కేవలం పాలకుల వైఫల్యమే కాదు, ప్రజల నిర్లక్ష్యం కూడా ఓ కారణంగా చూడాలి. మనకెందుకులే అనుకుంటే ఇలాగే సాగదీస్తారు. దేశాభివృద్ధి అంటే కేవలం ప్రభుత్వ పథకాలు, భారీ ప్రాజెక్టులు మాత్రమే కాదు. ప్రతి పౌరుడి బాధ్యతా యుతమైన పాత్ర పోషించాలి. ప్రజాస్వామ్య దేశంలో పౌరస్పృహ లేకపోతే పాలకులు మనలను ఏమారుస్తారని గుర్తించాలి. ప్రజల సమస్యల కంటే రాజకీయ ప్రయోజనాలు, అధికారం నిలబెట్టుకోవడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న తీరును చూస్తున్నాం. అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే తరహా పాలన సాగుతోంది. ఆదాయాలను మించి ఖర్చు చేస్తున్నారు. రాజకీయ నేతల జీత భత్యాలు తడిసి మోపెడు అవుతున్నాయి. సంపాదనే ధ్యేయంగా కొందరి పాలకుల ప్రధాన లక్ష్యంగా మారుతోంది. ప్రజాస్వామ్యంలో అధికారాన్ని ప్రజలే ఇస్తారు. కాబట్టి ప్రజల సంక్షేమం కోసం పనిచేయడం పాలకుల విధి. ప్రభుత్వాలు పారదర్శకంగా వ్యవహరించాలి. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయరాదు. కానీ నిత్యం జరుగుతున్నది దుర్వినియోగం తప్ప మరోటి కాదు. ప్రజల సమస్యలను వినడం, తెలుసుకోవడం, అభివృద్ధి ఫలాలు అందరికీ చేరేలా చూడడం అన్నది జరగడం లేదు. పాలనలో జవాబుదారీతనం లేకుండా పోతోంది. ఎన్నికల రోజున బలవంతంగా ఓటు వేసి ఐదేళ్లు మౌనంగా ఉండటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఇది మన కర్తవ్యాన్ని విస్మరించయడమే అవుతుంది. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, ప్రభుత్వ పనితీరును పరి శీలించడం, తప్పులను ఎత్తి చూపడం, మంచి కార్యక్రమాలను ప్రోత్సహించడం ప్రతి పౌరుడు బాధ్యతగా గుర్తించాలి. అధిక జనాభాతో సతమతం అవుతున్న మనం కనీస సౌకర్యలు లేనప్పుడు జనాభాను పెంచాలన్న పిలుపును వ్యతిరేకించాలి. ఉన్న పౌరులకు ఎలాంటి సౌకర్యాలు ఇస్తున్నారో అడగాలి. గర్భిణీలకు కనీస డెలివరీ సరిపడా ఆస్పత్రులు, వసతులు లేవన్న విషయం పాలకులకు గుర్తు చేయాలి. జనాభా పెరుగుదల అనర్థ హేతవు తప్ప అభివృద్ధి కాదని గుర్తిస్తే మంచిది.

# అయోధ్య చోరీలో కీలక ఆధారలు సేకరణ

**కరెన్సీని జేబులు, బూట్లల్లో దాచుకుని తరలింపు**

**70సార్లు దొంగతనం..చూసీచూడనట్లుగా అధికారులు**

**సిసి టివి ఫుటేజ్ ఆధారాలను సుకరించిన సిట్**



**అయోధ్యజూలై 07 (రిపబ్లిక్ న్యూస్):**
అయోధ్య రామ మందిర విరాళాల చోరీ కేసులో కీలక ఆధారాలను సేకరించినట్లు సిట్ వెల్లడించింది. ఈ విషయంపై యూపీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఏప్రిల్ 27 నుంచి జూన్ 5 వరకు విరాళాల లెక్కింపు చేపట్టిన వ్యక్తుల్లో కొందరు డబ్బులు అపహరించినట్లు సీసీటీవీ దృశ్యాల్లో తేలిందని పేర్కొంది. ఈ 39 రోజుల్లో లెక్కించే సమయంలో కొంతమంది సిబ్బంది కరెన్సీ నోట్ల కట్టలను, చిల్లరను తమ దుస్తులు, జేబులు, బూట్లలో దాచిపెట్టినట్లు సీసీటీవీ రికార్డుల్లో కనిపించిందని తెలిపింది. డబ్బును సిబ్బంది దొంగలిస్తున్నట్లు చూసిన కొందరు అధికారులు కూడా వారిని ఆపడానికి ప్రయత్నించలేదని సిట్ పేర్కొంది. నిందితులు దాదాపు 70 సార్లు దొంగతనాలకు పాల్పడినట్లు అధికారులు వెల్లడించారు. దర్యాప్తులో భాగంగా ట్రస్ట్ సభ్యులు, బ్యాంకు అధికారులు, భద్రతా సిబ్బంది, లెక్కింపు సిబ్బందిని విచారించామన్నారు. వారి వాంగ్మూలాల ప్రకారం ఏప్రిల్ 27కి ముందు కూడా విరాళాల చోరీ జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. పాత సీసీటీవీ ఫుటేజ్ అందుబాటులో లేకపోవడంతో ఈ విషయంలో ఆధారాలు సేకరించడం సవాలుగా మారిందన్నారు. మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు ఐదేళ్ల ఖాతాలను రీఆడిట్ చేస్తున్నామని.. బ్యాంకు రికార్డులు, విరాళాల పత్రాలు, ఆలయ నిర్మాణ వ్యయాలు, బంగారం, వెండి వస్తువులతో సహా అన్ని ఆర్థిక లావాదేవీల రికార్డులు పరిశీలిస్తున్నామని తెలిపారు. దర్యాప్తులో భాగంగా ఆలయంలో భద్రతా తనిఖీలు, బయోమెట్రిక్ హాజరు, డిజిటల్ పరికరాలపై పరిమితులు, సీసీటీవీ పర్యవేక్షణ వంటి చర్యల్లో అనేక లోపాలు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ లోపాలను వినియోగించుకుని నిందితులు చోరీకి పాల్పడ్డారని తెలిపారు. విలువైన కానుకల నిర్వహణ, డాక్యుమెంటేషన్, తూకం వేయడం వంటి వాటిల్లోనూ పలు విధానపరమైన లోపాలు ఉన్నట్లు వెల్లడించారు. ఈ కేసులో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుష్ మిశ్రా, మనీష్ కుమార్ యాదవ్, కరుణెళిష్ పాండే, రామశంకర్ మిశ్రాలకు ప్రమేయం ఉన్నట్లు నిర్ధరించారు. సీసీటీవీ దృశ్యాల్లో అవినాష్ శుక్లా, మనీష్ కుమార్ యాదవ్‌లు పలుమార్లు నగదు, నగలను అపహరిస్తున్నట్లు రికార్డ్ అయ్యిందని పేర్కొన్నారు.

# హోర్ముజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్తత

**రెండు నౌకలపై ఇరాన్ మిస్సైల్ దాడి**

**టెహ్రాన్,జూలై 07 (రిపబ్లిక్ న్యూస్)::** హోర్ముజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు చోటుచేసుకున్నాయి. హోర్ముజ్‌లో ప్రయాణిస్తున్న రెండు నౌకలపై ఇరాన్ రెవల్యూషనరీ కార్ప్స్ గార్డ్స్ దాడులు చేసింది. రెండు నౌకలపై మిస్సైల్స్ ప్రయోగించింది. ఈ దాడుల్లో రెండు నౌకలు దెబ్బ తిన్నాయి. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ విషయాన్ని అమెరికా అధికారులు మీడియాకు వెల్లడించారు. కాగా, మూడు వారాల క్రితం అమెరికా, ఇరాన్ దేశాలు మెమొరాండమ్ ఆఫ్ అండర్‌స్టాండింగ్‌పై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం హోర్ముజ్ జలసంధిలో దాడులు ఆపేస్తామని ఇరాన్ ప్రకటించింది. రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం జరిగిన తర్వాత కూడా ఇరాన్ దాడులకు పాల్పడటంపై అమెరికా ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. మరో ఘటనలో.. ఒమన్‌లోని లిమా తీరంలో దక్షిణ దిశగా ప్రయాణిస్తున్న ఓ ఆయిల్ ట్యాంకర్‌ను పేలుడు వస్తువు బలంగా ఢీకొట్టింది. దీని కారణంగా ఆ నౌక ఎడమ వైపు భాగంలో భారీగా మంటలు చెలరేగాయి. బ్రిటీష్ మిలిటరీకి చెందిన 'యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్' ఈ ప్రమాదాన్ని అధికారికంగా ధ్రువీకరిస్తూ ప్రకటన విడుదల చేసింది.

# జోసఫ్ రావణ్‌ను ఎలా సమర్థిస్తారు ?

**జగన్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే కోటంరెడ్డి**

**నెల్లూరు,జూలై 07 (రిపబ్లిక్ న్యూస్):**



జోసఫ్ రావణ్ వంటి వ్యక్తిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమర్థించడం దుర్మార్గమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విమర్శించారు. దేవుళ్లు, పీఠాధిపతులపై జోసఫ్ రావణ్ తీవ్ర వ్యాఖ్యలు చేసినా జగన్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. జోసఫ్ రావణ్‌ను ఎందుకు సమర్థిస్తున్నారని నిలదీశారు. దేవుడిని నమ్మడం, నమ్మకపోవడం వ్యక్తిగత విషయమని, కానీ ఎవరికీ మత విశ్వాసాలను అవమానించే హక్కు లేదన్నారు. జోసఫ్ రావణ్‌పై నమోదైన కేసులను న్యాయస్థానాలే తేల్చాలని, అలాంటి కేసులు పెట్టడం తప్పని ఎలా చెబుతారని జగన్‌ను ప్రశ్నించారు. జోసఫ్ రావణ్‌ను జగన్ సమర్థించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించిన కోటంరెడ్డి, వైసీపీ అధ్యక్షుడిగా జగన్.. భారతీయులకు, అన్ని మతాల ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, గతంలో వైఎస్ భారతిపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకున్న విషయాన్ని ప్రస్తావించిన ఆయన, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కూడా జోసఫ్ రావణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే కోటంరెడ్డి వివరించారు.

# మతాల మధ్య చిచ్చుకు వైసిపి యత్నం

**హిందువులపై విషం చిమ్ముతున్న ప్రశ్న రావణ్, ప్రకాశ్ రాజ్,జడ శ్రవణ్**

**వీరందరికి మద్దతుగా నిలుస్తున్న వైసిపి నేతలు**

**మబండిపడ్డ ఎపి సాధుపరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద**

**విశాఖపట్నం,జూలై 07 (రిపబ్లిక్ న్యూస్):**



మతాల మధ్య చిచ్చుపెట్టాలని వైసీపీ చూస్తోందని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతి ఆరోపించారు. ప్రశ్న రావణ్, జడ శ్రవణ్ కుమార్, ప్రకాశ్ రాజ్.. ప్రతిరోజూ హిందువులపై విషాన్ని చిమ్ముతున్నారని మండిపడ్డారు. హిందూ వ్యతిరేకంగా ఉన్నవారందరికీ వైసీపీ న్యాయ సహాయం చేస్తోందన్నారు. మంగళవారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. హిందువుల పేర్లు పెట్టుకుని సనాతన ధర్మాన్ని కించపరిచేలా నటుడు ప్రకాశ్ రాజ్ మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల ఆరాధ్య దైవాలను కించపరిచే హక్కు ఎవరిచ్చారని స్వామిజీ ప్రశ్నించారు. ప్రభుత్వం.. తప్పులు చేస్తున్న వారిని చట్టప్రకారం అరెస్టు చేస్తుంటే అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలో జరిగిన తప్పులను ఎత్తి చూపినందుకే తమను టా÷-గ్గ÷ట్ చేశారన్నారు. హిందూ మనోభావాలను దెబ్బతీస్తూ చేస్తున్న వ్యాఖ్యల వెనుక వైసీపీ కుట్ర ఉందని స్వామి శ్రీనివాసానంద ఆరోపించారు. తమిళనాడు సీఎం విజయ్‌పై స్వామి శ్రీనివాసానంద సరస్వతి ప్రశంసలు కురిపించారు. హిందూ ఆలయాల నుంచి వచ్చే నిధులను ఆలయాల అభివృద్ధి కోసమే వాడుతామని తమిళనాడు సీఎం తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. విజయ్ నిర్ణయాన్ని తాము సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని చెప్పారు. హిందూ ఆలయాల నిధులను ఇతర అవసరాల కోసం మళ్లించకూడదని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సీఎంలు కూడా తమిళనాడు సీఎం తీసుకున్న నిర్ణయమే తీసుకోవాలని స్వామిజీ కోరారు. ప్లాన్ ప్రకారమే సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లపై దాడులు చేస్తున్నారని హిందూ సంఘాల నేత తురగా శ్రీరామ్ అన్నారు. ఏపీలో రిజర్వేషన్ల జిహాద్ జరుగుతోందని ఆరోపించారు. రిజర్వేషన్లను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రిజర్వేషన్లు లాక్కునేవారి వెనుక నాయకులు ఉన్నారని వ్యాఖ్యానించారు. కొంతమంది యూట్యూబర్, జర్నలిస్టుల ముసుగులో హిందుత్వంపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రశ్న రావణ్‌కు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మద్దతు ఇస్తున్నారంటే అర్థం ఏంటి అని శ్రీరామ్ ప్రశ్నించారు.

# అమెరికాలో మరో తెలుగు విద్యార్థి మృతి

**రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన అట్లూరి ప్రసన్న**




**విజయవాడ,జూలై 07 (రిపబ్లిక్ న్యూస్):**
ఉన్నత చదువుల కోసం అమెరికాకు వెళ్లిన మరో తెలుగు విద్యార్థిని అనుకోని రీతిలో ప్రాణాలు కోల్పోయింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అట్లూరి ప్రసన్న.. న్యూయార్క్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. ఆమె తన స్నేహితులతో కలిసి కారులో సమీపంలోని గుడికి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. సిగ్నల్ వద్ద ఆగి ఉన్న వీరి కారును మరో వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ప్రసన్నతో పాటు మరో అమ్మాయి ఘటనాస్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలవ్వగా.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రసన్న స్వస్థలం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు గ్రామం. ఇటీవలే పేస్ యూనివర్సిటీ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తిచేసింది. ఉద్యోగ ప్రయత్నాల్లో ఉండగా.. ఇలా రోడ్డు ప్రమాదంలో కన్నుమూయడంతో ఆమె కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

# డిఎస్పీ భీమ్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్





**హైదరాబాద్,జూలై 07 (రిపబ్లిక్ న్యూస్):** ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్ట్ అయిన డీఎస్పీ భీమ్‌రెడ్డికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. భారీ ఎత్తున అక్రమాస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో ఏసీబీ అధికారులు ఆయన నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ తనిఖీల్లో ఏకంగా రూ. 300 కోట్లకు పైగా విలువైన అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. దీంతో ఆయన్ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, కోర్టు ముందు హాజరుపరిచారు. కేసు తీవ్రతను పరిశీలించిన న్యాయస్థానం భీమ్‌రెడ్డికి 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చింది. కోర్టు ఆదేశాల అనంతరం పోలీసులు ఆయన్ను గట్టి భద్రత నడుమ చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## వడ్డెర కాలనీ (శివాజీ నగర్ )బదిలీపై వెళ్తున్న కార్యదర్శి వెల్ది దివ్య జ్యోతికి ఆత్మీయ వీడ్కోలు

# కొత్త కార్యదర్శి మహమ్మద్ అమీర్కు సన్మానం




**రాయికల్ పట్టణం జూలై,07( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం వడ్డెర కాలనీ ( శివాజీ నగర్) గ్రామం నుండి బదిలీపై వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి వెల్ది దివ్య జ్యోతికి సోమవారం సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, పాలకవర్గం, గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ అమీర్కు సన్మాన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్, గ్రామస్తులు మాట్లాడుతూ దివ్య జ్యోతి గ్రామ అభివృద్ధికి చేసిన కృషి ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.నూతన పంచాయతీ కార్యదర్శి అమీర్ ను గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోదాసు చంద్రశేఖర్, ఉప సర్పంచ్ బోదాసు రాజేష్, వార్డు సభ్యులు బోదాసు లక్ష్మి, వెంకటి, సూర మాధురి, మురళి, పల్లపు అశోక్, బోదాసు రాజేశ్వరి, రాజారెడ్డి, పల్లపు వెంకట్, బోదాసు వెంకవ్వ, రాజయ్య, బోదాసు లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ మన్నెగుండ్ల వెంకమ్మ-నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు బేతి మోహన్, ఉపాధ్యాయులు నవ్యశ్రీ, కారోబార్ జలంధర్, అంగన్వాడీ టీచర్ సుజాత, ఆశవర్కర్ సుమలత, గ్రామ పెద్దలు అల్లెపు గంగాధర్, దేవల్ల నర్సయ్య,వివోఏ రోజా, మహిళా సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వమే లక్ష్యం....సమాజహితమే గమ్యం

**- 32 ఏళ్ల ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి ప్రజలే బలమైన వెన్నెముక**

**-పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు,**

**-ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించిన జిల్లా కమిటీ**

**-ఉద్యమానికి అండగా నిలిచిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు**



**రాయికల్ పట్టణం జులై 07( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా సామాజిక సమానత్వం సాధనే లక్ష్యంగా, సమాజహితమే ఉద్యమ గమ్యంగా 32 ఏళ్లుగా నిరంతర పోరాటం సాగిస్తున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం తెలుగు రాష్ట్రాల్లో సామాజిక చరిత్రలో చెరగని ముద్ర వేసిందని ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ పేర్కొంది. ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, ఉద్యమ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకుని జగిత్యాలలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి ఉద్యమ ఆశయాలను స్మరించుకున్నారు.
అనంతరం జిల్లా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ మాట్లాడుతూ, పాలకుల కుట్రలను ఎదుర్కొంటూ, ఉద్యమ ద్రోహుల వెన్నుపోట్లను తట్టుకుంటూ, ఎన్నో అడ్డంకులను అధిగమిస్తూ 32 ఏళ్లుగా ఉద్యమాన్ని సజీవంగా నిలబెట్టిన ఘనత మందకృష్ణ మాదిగ నాయకత్వానిదేనని కొనియాడారు.
స్వతంత్ర భారతదేశంలో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న అతిపెద్ద సామాజిక ఉద్యమాల్లో ఎమ్మార్పీఎస్ ఒకటేనని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం సాగించిన పోరాటం ద్వారా వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని, మాదిగ జాతికి ఆత్మగౌరవం, గుర్తింపు, అస్థిత్వాన్ని కల్పించడంలో ఉద్యమం కీలక పాత్ర పోషించిందని తెలిపారు.మాదిగల సమస్యలకే పరిమితం కాకుండా గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులు, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, హత్యలు, అత్యాచారాలకు గురైన మహిళల న్యాయం కోసం కూడా ఎమ్మార్పీఎస్ అనేక మానవతా ఉద్యమాలు చేపట్టిందని పేర్కొన్నారు. ప్రస్తుతం అనాథ పిల్లల సంక్షేమం కోసం కూడా ఉద్యమం నిరంతరంగా కృషి చేస్తోందన్నారు.సమాజంలో ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను రూపుమాపి నిజమైన సామాజిక సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ పరమావధి అని స్పష్టం చేశారు. సమాజహితం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.
చివరగా, గత 32 ఏళ్లుగా ఉద్యమాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడుతున్న మాదిగ సమాజానికి, అలాగే ఎమ్మార్పీఎస్కు అండగా నిలిచిన అన్ని వర్గాల ప్రజలకు జిల్లా కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్,బొల్లె అనిల్, జిల్లా కార్యదర్శి సంగెపు ము త్తు, కౌన్సిలర్ దుమల రాజ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా జగిత్యాల జిల్లా ఇంచార్జ్ నక్క సతీష్, జిల్లా కార్యదర్శిలు కొల్లూరు సురేందర్, బాదినపెల్లి సురేష్,గొల్లపల్లి మండల ఇన్చార్జి చెవులమద్ది రమేష్, గొల్లపెల్లి సోషల్ మీడియా ఇన్చార్జ్ మధుసూదన్, జగిత్యాల రూరల్ మండలం ఇంచార్జ్ మారంపల్లి విజయ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంగాధర్, కండ్లపల్లి సర్పంచ్ బాలే రవి, విద్యార్థులు ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు

# అర్చకత్వంలో సంస్కరణలు జరిగాయి

## పురోహిత వ్యవస్థలోనూ కాలానుగుణ మార్పులు అవసరం

**డా. జితేందర్ రావు తనుగుల**
**సీనియర్ జర్నలిస్ట్**
**ప్రెసిడెంట్, తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీ వై జె ఎఫ్ )**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 7 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
భారతీయ సనాతన ధర్మంలో అర్చకులు, పురోహితులు ఇద్దరూ సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకులు. వారి సేవల వల్లే వేలాది సంవత్సరాలుగా మన సంస్కృతి, సంప్రదాయాలు, వేద వైభవం నేటికీ సజీవంగా నిలిచి ఉన్నాయి. అందువల్ల ఈ వ్యవస్థలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత. అదే సమయంలో కాలానుగుణంగా అవసరమైన నిర్మాణాత్మక మార్పులను స్వీకరించడం కూడా సమాజ అభ్యున్నతికి అవసరమే.
గతంలో దేవాలయ అర్చక వ్యవస్థలో పలు సంస్కరణలు అమలయ్యాయి. శిక్షణ, అర్హతలు, సేవా ప్రమాణాలు, పరిపాలనా పారదర్శకత వంటి అంశాల్లో తీసుకున్న చర్యలు వ్యవస్థను మరింత బలోపేతం చేశాయి. దీంతో భక్తుల్లో విశ్వాసం పెరిగింది; సేవల నాణ్యత కూడా మెరుగుపడింది.
అదే విధంగా పురోహిత వ్యవస్థలో కూడా కాలానుగుణంగా కొన్ని సంస్కరణలను పరిశీలించాల్సిన అవసరం ఉంది. పురోహితులు నిర్వహించే వివాహాలు, ఉపనయనాలు, గృహప్రవేశాలు, శాంతి హోమాలు, శ్రాద్ధకర్మలు వంటి కార్యక్రమాలు ప్రతి కుటుంబ జీవితంలో అత్యంత పవిత్రమైన సందర్భాలు. అలాంటి సందర్భాల్లో శాస్త్రపాండిత్యంతో పాటు సేవాభావం, సమయపాలన, పారదర్శకత, వినయం, ప్రజలతో సౌహార్దపూర్వక వ్యవహారం కూడా అంతే ముఖ్యమైనవి.
నేటి యువతకు ఆచారాల వెనుక ఉన్న ఆధ్యాత్మిక, శాస్త్రీయ, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని అర్థమయ్యే భాషలో వివరించగల సామర్థ్యం ప్రతి పురోహితునికి ఉంటే ధర్మం పట్ల ఆసక్తి మరింత పెరుగుతుంది. ఆధునిక సమాజంతో అనుసంధానం కావడానికి నిరంతర శిక్షణ, అధ్యయనం, సేవా ప్రమాణాల రూపకల్పన వంటి అంశాలపై కూడా దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైంది.
సంస్కరణలు అంటే సంప్రదాయాలను మార్చడం కాదు. వాటి మూలసారాన్ని కాపాడుకుంటూనే వ్యవస్థను మరింత సమర్థవంతంగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దడమే వాటి ఉద్దేశం. అందుకే అర్చకత్వంలో జరిగిన సానుకూల మార్పుల మాదిరిగానే, పురోహిత వ్యవస్థలోనూ అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ, శాస్త్రవేత్తలు, పీఠాధిపతులు, ఆగమ పండితులు, పురోహిత సంఘాలు, భక్తులు కలిసి చర్చించి కాలానుగుణ సంస్కరణల దిశగా అడుగులు వేయడం సమాజ శ్రేయస్సుకు దోహదపడుతుంది.
ధర్మం శాశ్వతమైనది. అయితే ధర్మాన్ని ప్రజలకు చేరవేసే విధానాలు కాలానికి అనుగుణంగా మరింత సమర్థవంతంగా మారాలి. అప్పుడు మాత్రమే సనాతన సంప్రదాయాల గొప్పతనం భావితరాలకు మరింత బలంగా చేరుతుంది. సంస్కరణలు వ్యక్తులపై విమర్శ కాదు; వ్యవస్థను మరింత గౌరవప్రదంగా, ప్రజలకు చేరువగా, విశ్వసనీయంగా తీర్చిదిద్దే నిర్మాణాత్మక ప్రక్రియగా వాటిని చూడాల్సిన అవసరం ఉంది.

# కడియం శ్రీహరిపై రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేసిన కొండా సురేఖ



**జూలై 07 (రిపబ్లిక్ న్యూస్):**
మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య ఆధిపత్య పోరు కాంగ్రెస్ పార్టీలో దుమారం రేపుతోంది. కడియం శ్రీహరిపై ఏకంగా సీఎం రేవంత్ రెడ్డికి కొండా సురేఖ ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి అయిన తనకే కనీస సమాచారం ఇవ్వకుండా... ఆ శాఖ ఉన్నతాధికారులతో కడియం ఏకంగా అధికారిక సమీక్ష నిర్వహించారంటూ మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఆమె నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మూడు పేజీల లేఖ రాస్తూ అధికారికంగా ఫిర్యాదు చేశారు. కడియం శ్రీహరి ప్రభుత్వ పరిపాలనా విధానాలను, మంత్రిగా తన అధికార పరిధిని పూర్తిగా బేఖాతరు చేశారని ఆమె సీఎం దృష్టికి తీసుకెళ్లారు.
దేవాదాయ శాఖకు సంబంధించిన పరిపాలన, కీలక నిర్ణయాలు, అధికారిక సమీక్షలన్నీ పూర్తిగా సంబంధిత శాఖా మంత్రి పరిధిలోకే వస్తాయని కొండా సురేఖ స్పష్టం చేశారు. కానీ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవాదాయ శాఖ డైరెక్టర్తో పాటు ఇతర ఉన్నతాధికారులను పిలిపించుకుని... దేవాలయాల అభివృద్ధి, నిధుల కేటాయింపులు, మాస్టర్ ప్లాన్ల రూపకల్పన, భూముల పరిరక్షణ వంటి అంశాలపై సమీక్ష చేశారని లేఖలో మండిపడ్డారు. అంతేకాకుండా అధికారులకు డెడ్లైన్లు కూడా పెట్టడం పరిపాలనా పరంగా తీవ్ర అభ్యంతరకరమని, ఇది ప్రభుత్వ 'రూల్స్ ఆఫ్ బిజినెస్' స్ఫూర్తిని నిలువునా ఉల్లంఘించడమేనని తేల్చిచెప్పారు.రాజకీయాల్లో ఎంతో అనుభవం ఉన్న కడియం శ్రీహరికి... శాఖా పరమైన నిర్ణయాలు మంత్రి ఆధ్వర్యంలోనే జరగాలనే కనీస విషయం తెలియదా అని కొండా సురేఖ నిలదీశారు. తనను పూర్తిగా పక్కనపెట్టి ఇలాంటి సమీక్షలు చేయడం ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో చెడు సంప్రదాయానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి అధికార యంత్రాంగంలో తీవ్ర అయోమయానికి కారణమవుతాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కడియం శ్రీహరి నుంచి వివరణ కోరాలని... అలాగే పార్టీ క్రమశిక్షణా కమిటీ ద్వారా విచారణ జరిపించి ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కొండా సురేఖ కోరారు



## రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య పుస్తకాలు అందజేసిన పడాల భీమయ్య



**రాయికల్ పట్టణం జూలై,07( రిపబ్లిక్ న్యూస్)**
విద్యార్థులు క్రమశిక్షణ తో చదివితే ఉన్నత లక్ష్యాలు సాధిస్తారని యస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పడాల తిరుపతి తండ్రి పడాల భీమయ్య అన్నారుజగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు లో విద్యార్థులకు దాదాపు ఐదు వేల రూపాయల విలువైన నోట్ బుక్ లను మంగళవారం ఆయన పిల్లలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువు వల్ల జీవితంలో ఉన్నతంగా ఎదుగుతారని అన్నారు.పాఠశాల సముదాయం ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ, పాఠశాల పూర్వ విద్యార్థులు చాలామంది ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించారని వారిని స్ఫూర్తిగా తీసుకుని బాగా చదవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రాజశేఖర్, చెరుకు మహేశ్వర శర్మ,జి.తరంగిణి,పి.రమేష్, రాజమహ్మద్ ,యం.డి.సలీం తదితరులు పాల్గొన్నారు.అనంతరం భీమయ్య ను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## రాయికల్ పట్టణంలో 32వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**రాయికల్ పట్టణం జూలై,07 ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు జెండా ఆవిష్కరించి, ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొబ్బల వేణుగోపాల్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమాన హక్కులు, ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాలుగా నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. ఉద్యమ ఆశయాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లి, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బెక్కెం వెంకటేష్, మారంపెల్లి సాయికుమార్, లింగంపల్లి సుభాష్, లింగంపల్లి రాజేష్, లక్ష్మీనర్సయ్య, ధోనకంటి రాజేందర్, లింగంపల్లి గంగాధర్, అగ్గిమల్ల రాంప్రసాద్, సుంకే గంగరాజం, మారంపెల్లి గంగాధర్, బొమ్మేన ప్రకాష్, కండ్లపెల్లి శేఖర్, నల్ల నరేందర్ తదితరులు పాల్గొని ఎమ్మార్పీఎస్ ఉద్యమ స్ఫూర్తిని కొనియాడారు.ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, ఉద్యమ బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

## జోగిపేట చేనేత సహకార సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




**అందోల్ ప్రతినిధి జులై 7 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )** అందోల్ మండలం జోగిపేట పట్టణంలో చేనేత సహకార సంఘము ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులు గా పడిగే సత్యం గారు ఉపాధ్యక్షుడు గా అనంత్ రాజ్ కోశాధికారీగా వెంకటేశం గారిని మిగతా పెద్దలు డైరెక్టర్లుగా చిట్యాల మధు రమేష్ ఇద్దరు మహిళ మణులు మొత్తము 9 మంది తో నూతన చేనేత సంఘము ఏర్పడ్డది ఈ కార్యక్రమం లో గౌరవ మున్సిపల్ చైర్మన్ ఎస్ కృష్ణ రెడ్డి గారు వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) గారు కౌన్సిలర్ రాజశేఖర్ గారు మాజీ కౌన్సిలర్లు అల్లే శ్రీకాంత్ గారు మాజీ కౌన్సిలర్ నాగరాజ్ మాజీ సంగం అధ్యక్షులు అశోక్ కుమార్ గారు ఇతర సంగం పెద్దలు పాల్గొన్నారు

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్






**మెదక్ జిల్లా ప్రతినిధి జులై 7 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
నెలవారీ తనిఖీ షెడ్యూల్లో భాగంగా మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంగళవారం ఈవీఎం (ఇ వి ఎం ) గోదామును వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఈవీఎంల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే గోదాం వద్ద అమలులో ఉన్న భద్రతా ప్రమాణాలు, రికార్డుల నిర్వహణను పర్యవేక్షించారు.ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా భారత ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ తనిఖీలో ఎన్నికల విభాగ అధికారులు, సంబంధిత సిబ్బంది, పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు ప్రోటోకాల్‌కు అనుగుణంగా పకడ్బందీగా పూర్తి చేయాలి

**ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలి**

**హెలిప్యాడ్, తహసీల్దార్ కార్యాలయం, ప్రజా వేదికలను పరిశీలించిన రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

**నంద్యాల బ్యూరో, జూలై 07( రిపబ్లిక్ న్యూస్):**
9వ తేదీన బనగానపల్లెలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సునీల్ షోరాన్, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ వీరి వెంట ఉన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన హెలిప్యాడ్, తహసీల్దార్ కార్యాలయం, ప్రజా వేదికతో పాటు ఇతర కీలక ప్రాంతాలను సందర్శించి వివిధ శాఖల అధికారులు చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమంలో, ప్రతి శాఖ అధికారి తనకు అప్పగించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఏర్పాట్లలో నాణ్యత, సమన్వయం, సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి లోపాలకు తావులేకుండా అన్ని పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. హెలిప్యాడ్ వద్ద భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, హెలికాప్టర్ ల్యాండింగ్, టేకాఫ్‌కు ఎటువంటి ఆటంకాలు లేకుండా పరిసర ప్రాంతాలను పూర్తిగా సిద్ధం చేయాలని ఆదేశించారు. హెలిప్యాడ్‌కు వెళ్లే రహదారులు, బ్యారికేడింగ్, భద్రతా వలయం, విద్యుత్ సరఫరా, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్య ఏర్పాట్లు, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాలకు సంబంధించిన ప్రతి అంశాన్ని ప్రభుత్వ ప్రోటోకాల్‌కు అనుగుణంగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.



ప్రజా వేదిక వద్ద సభా ప్రాంగణాన్ని సక్రమంగా అభివృద్ధి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తాగునీరు, మరుగుదొడ్లు, షామియానాలు, కుర్చీలు, విద్యుత్, సౌండ్ సిస్టమ్, వైద్య శిబిరం, అగ్నిమాపక సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర మౌలిక వసతులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజల రాకపోకలకు ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేసి ట్రాఫిక్ నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని పోలీసు శాఖకు మంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ప్రతి శాఖకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. అప్పగించిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. కార్యక్రమానికి సంబంధించిన ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవసరమైన చోట వెంటనే సవరణలు చేపట్టాలని ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేసి ఎలాంటి లోపాలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సునీల్ షోరాన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అత్యున్నత స్థాయి భద్రతా ఏర్పాట్లు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, బందోబస్తు, జనసంచార నియంత్రణ, అత్యవసర స్పందన బృందాలు, అగ్నిమాపక, వైద్య సేవలు పూర్తి సమన్వయంతో పనిచేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. భద్రతా విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమం జరిగే నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండేలా ప్రతి శాఖ నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో ఆటోమేటిక్ రైన్ గేజ్ స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి







**నంద్యాల బ్యూరో, జూలై 07 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన 9న బనగానపల్లెలో జరగనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి సందర్శించనున్న ప్రాంతాల్లో చేపట్టిన ఏర్పాట్లను తనిఖీ చేస్తూ, ప్రతి అంశాన్ని నాణ్యతతో, సమయపాలనతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా భారత వాతావరణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ రైన్ గేజ్ స్టేషన్‌ను కలెక్టర్ పరిశీలించారు. గత పదేళ్లుగా నిర్వహణ లేక పనిచేయకుండా ఉన్న ఈ కేంద్రాన్ని జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవతో తిరిగి పనిచేసే స్థితికి తీసుకురావడం జరిగిందని భూగర్భ జల శాఖ డిడి రఘురాం కలెక్టర్‌కు వివరించారు. ఈ మేరకు భారత వాతావరణ శాఖ అధికారులతో సమన్వయం చేసి, అవసరమైన సాంకేతిక సిబ్బందిని రప్పించి స్టేషన్‌ను పునరుద్ధరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆటోమేటిక్ రైన్ గేజ్ స్టేషన్ ద్వారా ఎలాంటి మానవ ప్రమేయం లేకుండానే వర్షపాతం వివరాలు అత్యంత ఖచ్చితంగా నమోదు అవుతాయని తెలిపారు. గతంలో మాన్యువల్ విధానంలో వర్షపాతం కొలిచే పరిస్థితి ఉండగా, ప్రస్తుతం ఆధునిక సాంకేతికతతో రియల్ టైమ్‌లో వర్షపాతం నమోదై సంబంధిత కేంద్రాలకు చేరుతుందని పేర్కొన్నారు. అధికారులు ఆటోమేటిక్ రైన్ గేజ్ స్టేషన్ పనితీరును కలెక్టర్‌కు వివరించారు. 200 మిల్లీమీటర్ల ఫనల్ ద్వారా సేకరించిన వర్షపు నీరు టిప్పింగ్ బకెట్‌లోకి చేరుతుందని, ప్రతి 0.5 మిల్లీమీటర్ల వర్షపాతానికి ఒకసారి బకెట్ టిల్ట్ అవుతుందని తెలిపారు. ఆ టిల్ట్‌లను మ్యాగ్నెటిక్ స్విచ్ గుర్తించి డేటా లాగర్‌కు పంపుతుందని, నమోదైన టిప్స్ ఆధారంగా ఆ రోజు కురిసిన వర్షపాతాన్ని అత్యంత ఖచ్చితంగా లెక్కించవచ్చని వివరించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఎలాంటి లోపాలకు తావులేకుండా పూర్తి చేయాలని, సందర్శించే ప్రతి ప్రాంతంలో పరిశుభ్రత, భద్రత, మౌలిక సదుపాయాలు, సాంకేతిక ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు.

# ఈ నెల 3వ శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలి.

**-జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.**

**కర్నూలు,జూలై 07 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా వ్యాప్తంగా ఈ నెల 3వ శనివారం పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.
మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వ్యాప్తంగా మొక్కల పెంపకం అంశం పై కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో మొత్తం 45 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించగా, ఇప్పటికే వివిధ శాఖలకు లక్ష్యాలు కేటాయించామని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా అవి సురక్షితంగా ఉండి, ఆరోగ్యంగా పెరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.. మొక్కల సంరక్షణ, పెరుగుదలను నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రస్తుతం మన గ్రీన్ కవర్ 6% మాత్రమే ఉండగా, అది కనీసం 33% వరకు చేరాల్సిన అవసరం ఉందన్నారు. 45 లక్షల మొక్కలు



నాటినా గ్రీన్ కవర్ కేవలం సుమారు 1% మాత్రమే పెరుగుతుందన్నారు. అందుకే ఈ లక్ష్యాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి ఒక్కో మొక్కను అందించి, మొక్కలను విద్యార్థులు సంరక్షించే విధంగా ఉపాధ్యాయుల చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు మొక్కలను అందించాలని, ముఖ్యంగా పండ్ల మొక్కలను ఇస్తే వాటి సంరక్షణపై వారికి సహజంగానే ఆసక్తి పెరుగుతుందన్నారు. ఇలాంటి చిన్నచిన్న అంశాలను దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక రూపొందిస్తే ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయన్నారు. శాస్త్రీయ పద్ధతిలో ప్లాంటేషన్‌తో పాటు సీడ్ పెల్లెటైజేషన్‌ను సమర్థవంతంగా అమలు చేస్తే హరితాభివృద్ధి లక్ష్యాలను మరింత వేగంగా, స్థిరంగా సాధించవచ్చన్నారు. అవసరమైన చోట అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టే అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ జిఎం ను ఆదేశించారు. నగరంలోని అన్ని పార్కులు, బ్యూటిఫికేషన్ ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ భూముల గట్లపై (బండ్లపై) సుబాబుల్ మొక్కలను నాటేలా ఉద్యానవన, వ్యవసాయ శాఖలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇవి వేగంగా పెరిగి నీడను అందించడంతో పాటు రైతులకు ఉపయోగకరంగా ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. మొక్కలను సకాలంలో తీసుకుని నాటే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు ప్రారంభమైన వెంటనే మొక్కలు నాటడం పూర్తి చేయాలని, ఇది సీజనల్ కార్యక్రమం కావడంతో ఆలస్యం చేయకుండా లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఎస్ ఐ మంజునాథ్ నూతన గృహప్రవేశం



**అనంతపురం / బెలుగుప్ప, జూలై 07,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం బెలుగుప్ప మండలం రామనేపల్లి గ్రామానికి చెందిన సబ్‌ఇన్‌స్పెక్టర్ వాల్మీకి మంజునాథ్ కుటుంబ సభ్యులు నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు, స్నేహితులు, అభిమానులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా రైతు కుటుంబంలో జన్మించిన మంజునాథ్ కష్టపడి చదివి పోలీసు శాఖలో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా ఎంపిక కావడం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి పెంచుకున్న మంజునాథ్ క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చి 34 కప్పులు, 10 మొమెంటోలు, 12 షీల్డులు, 4 పతకాలు సాధించారు. అనంతరం పోటీ పరీక్షలపై దృష్టి సారించి కృషి, పట్టుదలతో 2024-25 సబ్‌ఇన్‌స్పెక్టర్ బ్యాచ్‌లో 360 మంది ఎంపికైన అభ్యర్థుల్లో రాష్ట్ర స్థాయి టాపర్‌గా నిలిచి అరుదైన గుర్తింపు పొందారు.వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన యువకుడు క్రమశిక్షణ, అంకితభావంతో ఉన్నత స్థానాన్ని అందుకోవడం ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మంజునాథ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# సర్ ప్రక్రియ మరింత వేగవంతం కావాలి.

**..జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.**



**కర్నూలు, జూలై 07 (రిపబ్లిక్ న్యూస్):** గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో సర్ ప్రక్రియ మరింత వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లను ఆదేశించారు. మంగళవారం సర్ డిజిటైజేషన్ ప్రక్రియ అంశం పై కలెక్టర్ ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటైజేషన్ ప్రక్రియలో పాణ్యం 53.38%, కర్నూలు 48.64%, ఆదోని 51.37% ఉందని, మిగతా నియోజకవర్గాలు ఇప్పటికే 60% దాటగా, పత్తికొండ 64%, కోడుమూరు 65.83%, ఆలూరు 65.10%, 65% లక్ష్యానికి చేరుకున్నాయన్నారు.. పాణ్యం, కర్నూలు మరియు ఆదోని నియోజకవర్గాల ఈ ఆర్ ఓ లు అదనపు కృషి చేసి, ప్రస్తుత స్థాయి నుంచి 65% వరకు పనితీరును పెంచాలని కలెక్టర్ సంబంధిత ఈఆర్ఓ లను ఆదేశించారు. డిజిటైజేషన్ ప్రక్రియలో ఈరోజు సాయంత్రం నాటికి ఏ ఒక్క పోలింగ్ కేంద్రం కూడా 40 శాతం కంటే తక్కువ పురోగతితో ఉండకూడదన్నారు.. బుక్ ఏ కాల్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ బూత్ లెవల్ ఏజెంట్లను తప్పనిసరిగా బీఎల్ఓలకు సహకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రక్రియ పూర్తిచేయడంలో ఈ వారం అత్యంత కీలకమైనదన్నారు. అందువల్ల ప్రతి ఓటరును కవర్ చేయాలనే లక్ష్యంతో అన్ని రాజకీయ పార్టీల బీఎల్ఏలు చురుకుగా పనిచేయాలన్నారు. ఇప్పటికే ఈ అంశాలను రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి చెప్పి ఉంటారని, ఒకవేళ ఇంకా నిర్వహించకపోతే, ఈరోజే అత్యవసరంగా సమావేశం ఏర్పాటు చేసి, బీఎల్ఏలు బీఎల్ఓలకు పూర్తి సహకారం అందించేలా సూచనలు ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ.. ఆయా బీఎల్ఓలకు వారి పరిధిలో ఉన్న ఆర్పీలు సహకరించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, మెప్మా పీడీ లను ఆదేశించారు. ప్రతి ఎస్ హెచ్ జీ మెంబర్ కుటుంబానికి సంబంధించిన వెళ్లి, ఫామ్స్ కలెక్ట్ చేసి, బిఎల్ఓ లకు ఇచ్చే బాధ్యత ఆర్పీ లు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాలని జేసీ సూచించారు. టెలి కాన్ఫరెన్స్ లో కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులకు నంద్యాల లయన్స్ క్లబ్ పురస్కారాలు.

**-పురస్కారాలు అందుకున్న డాక్టర్ అలీ భాష, డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ కామిని నాగార్జున, డాక్టర్ ఉయ్యాలవాడ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ గురు ప్రసాద్.**

**-వైద్యుల సత్కార కార్యక్రమానికి సహకరించిన సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యుడు కుంచా మహేశ్వరరెడ్డి.**




**నంద్యాల జూలై 07 (రిపబ్లిక్ న్యూస్):**
జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఎంపిక చేసిన ఐదు మంది వైద్యులకు లయన్స్ క్లబ్ వైద్యుల దినోత్సవ పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు కుంచా మహేశ్వరరెడ్డి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ అలీ భాషా, ప్రముఖ ఎముకలు కీళ్ల శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి,డాక్టర్ ఉయ్యాలవాడ శ్రీధర్ రెడ్డి, ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ కామిని నాగార్జున, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ గురు ప్రసాద్ లకు లయన్స్ క్లబ్ వైద్యుల దినోత్సవం పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి,వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ,ఈ కార్యక్రమానికి సహకరించిన కుంచా మహేశ్వరరెడ్డి,లయన్స్ క్లబ్ కార్యదర్శి మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్,సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, రీజనల్ చైర్మన్ పీవీ సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, లయన్స్ జిల్లా గ్లోబల్ మెంబర్ షిప్ కోఆర్డినేటర్ రవి ప్రకాష్, అధిక సంఖ్యలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com